ఏకాంత సేవ

కవిరాజహంసలు, కవికులాలంకారులు
శ్రీ వేంకట పార్వతీశ్వర కవుల
భక్తిశృంగార కావ్యము.

ప్రచురణ
ఆంధ్ర ప్రచారిణీ పరిషత్
శ్రీరాం నగర్
కాకినాడ - 3.

వెల రు 5-00

ఇద్దఱి వదనంబులెదురైన యపుడు
విశ్వంబు ప్రాఁకెనే వెన్నెల తీఁగ !
ఒండొరుల పల్కులొక్కటైనపుడు
దిక్కుల నిండెనే దివ్యగానములు ?
ఉభయుల హృదయంబులొరసిన యపుడు
పరవశమయ్యెనే ప్రకృతి యంతయును !

(57 వ పుట - 47 వ పద్యఖండిక)

ఏకాంతసేవ

కవిరాజహంస, కవికులాలంకార

శ్రీ వేంకటపార్వతీశ్వర కవులు

రచించిన

భక్తిరసాత్మకమైన

ఆధునిక పద్య కావ్యము

సంపాదకుడు :

కళాప్రపూర్ణ బాలాంత్రపు రజనీకాంతరావు

ప్రకాశకులు :

బాలాంత్రపు వేంకటకృష్ణారావు

చైర్మన్, ఆంధ్రప్రచారిణీ పరిషత్తు

శ్రీరామనగర్, కాకినాడ.

(శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతివారి

ద్రవ్య సహాయంతో ఈ కావ్యము ముద్రితమైనది)

ఏకాంతసేవ

భక్తి రసాత్మకమైన

ఆధునిక పద్య కావ్యము

రచన : 1920

తొలికూర్పు : 1922

మలికూర్పు : 1936

మూడవకూర్పు : 1982

రచన

శ్రీ వేంకటపార్వతీశ్వర కవులు

మూల్యం : రు 5/ లు.

ప్రకాశకులు

బాలాంత్రపు వేంకటకృష్ణారావు

ఆంధ్రప్రచారిణీ పరిషత్

శ్రీరామనగర్, కాకినాడ- 3

ముద్రణ :

దేవ్ కాంత్ ప్రింటర్సు, తిరుపతి.

ప్రతులు- 1000

ప్రకాశకుల విజ్ఞప్తి
(తృతీయ ముద్రణ 1982)

1911 లో తణుకులో స్థాపితమై, నిడదవోలు, రాజమండ్రి కాకినాడ, పిఠాపురము, రామచంద్రపురములలోను తిరిగి కాకినాడ లోను, కార్యస్థానమును మార్చుకొంటూ, సంస్థాపకులూ, సదాశయులూ, లబ్ధప్రతిష్ఠులూ, కవిరాజహంసలూ, కవికులాలంకారులూ అయిన శ్రీ వేంకటపార్వతీశ్వర కవుల స్వీయకవితాసంపుటములను 200కు పైగా స్వతంత్రములు కొన్ని చాలా అనువాదములతో కూడిన నవలను, పురాణములను, అనుబంధగ్రంథమాలగా వెలువరిచిన చిన్న పుస్తకములను, బాలగీతావళులను పాఠశాలోపయుక్తములగు వాచకములను ప్రకటిస్తూ సుమారు ఒకఅర్థశతాబ్దము ఆంధ్ర మహాజనుల సాహిత్యాభిలాషను పెంపొందింపజేసిన ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయము. మన గ్రంథప్రచురణ చరిత్రలో వైతాళిక స్థానమును చూరగొన్నది

శ్రీ వేంకటపార్వతీశ్వరులకు సన్నిహిత సహచరుడును, గ్రంథనిలయనిర్వహణబాధ్యతలో భాగస్వామి అయిన శ్రీ స్వామీ సత్యప్రకాశ్ మెహెరానంద (పూర్వాశ్రమంలో శ్రీ బాలాంత్రపు సత్యనారాయణరావు) ప్రచారిణీ కార్య కలాపములు సమర్థముగా సాగుటకుగాను కొన్నేళ్ళు దానిని ఆంధ్ర ప్రచారిణీ లిమిటెడ్

గాను, 1977 నుంచి ఆంధ్రప్రచారి పరిషత్ అనే ఒక పబ్లిక్ చారిటబుల్ ట్రస్టుగా రూపొందుటకు తగిన ఏర్పాటులు చేస్తూ వచ్చారు. ప్రచారిణీ సాహిత్య వ్యాసంగము క్షీణసాగుతూ ఉండ డానికి కతిప్రయత్నాలు చేశారు.

అయితే, ఇటీవలనే శ్రీ స్వామీజీ సత్సంకల్పముతో చేసిన అభ్యర్థనమును పురస్కరించుకొని- 1938 నుంచి తిరిగి ప్రకటన భాగ్యము పొందని వేంకటపార్వతీశ్వర కవుల ప్రసిద్ధ పద్యకావ్యము 'ఏకాంతసేవ' పునర్ముద్రణకుగాను శ్రీమత్తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతివారు ద్రవ్యసహాయమును మంజూరు చేశారు. అందులకు 'శ్రీవారి' దేవస్థాన కార్యనిర్వాహకాధి కారు లకు ఆంధ్రప్రచారిణీ సదాకృతజ్ఞము! ఇప్పుడు 'ఏకాంతసేవ' మూడవముద్రణముతో ఆంధ్రప్రచారిణీ పరిషత్తు గ్రంథ ప్రక టన వ్యాసంగమునకు సముచితప్రోత్సాహమును పుంజుకొని, ఆంధ్రమహాజనులకు సేవ చేయగలదనీ, శ్రీవేంకటపార్వతీశ్వర కవులా, తత్సమకాలికులా, తరువాతి తరములా ఉత్తమరచయితల సద్గ్రంథములను ఆంధ్రమహాజనులకు అందిస్తూ ఉండగలందు లకు త్రికరణ శుద్ధిగా పని చేయగలదనీ ఆశిస్తున్నాము.

ఒకరెండేళ్ళక్రితమే 1980లో కళాప్రపూర్ణుడు, శ్రీబాలాంత్రపురజనీకాంతరావు 'ఏకాంతసేవకు' ఆంగ్లములో చేసిన అనువాదము శ్రీమత్తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారి ధార్మిక గ్రంథ ప్రచురణముగా వెలువడుటకు గాను, ఆంధ్ర ప్రచారిణీ పరిషత్తు తరపున శ్రీస్వామీ సత్యప్రకాశ్ ఆమోదముద్ర నందియ్యడమైనది ఇందుమూలముగా కూడా 'ఏకాంతసేవ' తెలుగు మూలము ముద్రణము కోసం ఆంధ్ర పాఠకుల అభిలాష పెరిగింది.

ఆధ్యాత్మిక మార్గావలంబియై లౌకిక వ్యవహారముతోటి సంపర్కమును పూర్తిగా వదలుకొన్న శ్రీస్వామీ సత్యప్రకాశ్ మెహెరానందావారి ఆశీస్సులు, ప్రార్థనలు, ఆంధ్రప్రచారిణీ వ్యాసంగమునకు సంబంధించిన లౌకికవ్యవహార బాధ్యతలను భుజస్కంధాలపైకి స్వీకరించిన పరిషత్తు అధ్యక్షుడగు నాకూ నాసహకార్య కర్తలయిన ఇతరట్రస్టీలకు మాకార్యనిర్వహణమును ఇతోధిక సామర్థ్యముతో చేపట్టుటకు తోడ్పడుగాక అని మా ఆశ.

'ఏకాంతసేవ' తెలుగుమూలమునకు ఈమూడవముద్రణపు సంపాదకీయబాధ్యతను శ్రీస్వామీజీ ఆనతిమేరకు మా ట్రస్టీల ఆమోదమును శిరసావహించి స్వీకరించిన చిరంజీవి 'రజనీ' తన బాధ్యతానిర్వహణలో కృతకృత్యుడైన విస్తరితాంధ్రపాఠక లోకపు మన్ననందుగాక అని మనసారా ఆశీర్వదిస్తున్నాము.

ఇట్లు

జూలై 1982 బాలాంత్రపు వేంకటకృష్ణారావు

అధ్యక్షుడు,

ఆంధ్రప్రచారిణీపరిషత్తు

కాకినాడ.

ఏకాంతసేవ

(తృతీయముద్రణము)

సంపాదకీయ పీఠిక

ప్రపంచసాహిత్య చరిత్రలో కవిత్వమూ గ్రంథరచనా కలిసిచేసే జంటకవులు చాలా అరుదుగా కనబడుతూ ఉంటారు. ఆంగ్ల సాహిత్యంలో మొదటిసారిగా తెలిసే జంటకవులు బోమా ఫ్లెచర్:- వీరిద్దరూ ప్రసిద్ధకవి షేక్స్పియర్‌కు సమకాలికులు. ఫ్రెంచి సాహిత్యంలో బీడ్, కీడ్మక్ అనే జంటకవులపేరు కనిపిస్తాయి. అయితే మన తెలుగుసాహిత్యపు విశిష్టతవేరు; మధ్యయుగంలోనే (16 వశతాబ్దం) కాకుండా ఆధునికయుగంలో కూడా (19, 20 శతాబ్దాలు) మనకు జంటకవులున్నారు మొట్టమొదటి జంట 16వశతాబ్దంలోని నంది మల్లయ్య, ఘంటసింగన్న వీరిద్దరు వరాహపురాణం పద్యకావ్యంగారచించి విజయనగర సామ్రాజ్యాధీశుడైన కృష్ణదేవరాయల తండ్రియైన తుళువ నరసానాయకునికి అంకితం చేశారు. ఆధునిక యుగపు తెలుగు సాహిత్యంలో మనకు చాలా మంది జంటకవులున్నారు. వారిలో ముఖ్యులు- తిరుపతి వేంకటకవులు, రామకృష్ణకవులు, కొప్పరపు సోదరకవుల, దేవులపల్లి సోదరకవులు, శేషాద్రిరమణకవులు, వేంకటపార్వతీశ్వర కవులు, పింగళికాటూరి కవులు. మొదటి అయిదు జంటలూ తమ అపార పాండిత్యానికీ కవితాద్వంద్వ యుద్ధాలలో ఆశుకవిత్వావధానాలకు పేరుపడి, విద్వత్సభాపూజ్యులు

జనరంజకులూ అనిపించుకున్నవారేగాని, కావ్యనాటకాది గ్రంథ రచన విస్తృతంగా సాగించినవారు వారిలో ఏకొందరో మాత్రమే. అయితే, చిట్టచివరి రెండు జంటలలోని కవులు మాత్రము సలక్షణ పద్యకావ్య రచనము వివిధ విషయశీర్షికలపైని విస్తృత ఖండకావ్యరచనమూ చేసినది పరిమితమే అయినా; వారి ఇతివృత్తపు ఎంపికా, కవితా శిల్పప్రమాణాల ఔన్నత్యమూ, పూర్వాంధ్ర మహాకవుల ఒరవడులనుండి పుణికి పుచ్చుకున్న లక్ష్యప్రాయమైన శైలీ మున్నగు సుగుణాల వల్ల అగ్రశ్రేణి గౌరవాన్నీ పాఠకుల ఆదరాభిమానాలనూ చూరగొన్నవారు.

పై జంటలలో చిట్టచివరి జంటకు ముందరిజంట వేంకట పార్వతీశ్వరకవులు. ఈ శతాబ్దపు మొదటిసగపు తెలుగుసాహిత్యముపై వారి ప్రభావం ఉండేది. ఆ జంటలోని కవులు శ్రీబాలాంత్రపువేంకటరావు. శ్రీవోలేటిపార్వతీశము. 'ఏకాంతసేవ' వీరు రచించిన విలక్షణమైన పద్యకావ్యము. వీరుఆంధ్ర దేశపు తొట్టతొలుతటి గ్రంథప్రచురణ సంస్థలలో ఒకటియైన ఆంధ్రప్రచారి గ్రంథ నిలయమును 1911లో తణుకులో సంస్థాపించారు. కావ్యకుసుమావళి, ఏకాంతసేవ, బృందావనము వంటి పద్యకావ్యములు, రెండునందలకుపైగా నవలలు, పురాణములు వేంకట

పార్వతీశ్వర కవులు రచనలు, ఇతరకవుల రచనలు వారి "ప్రచారిణి" ద్వారా వెలువడి, అర్ధశతాబ్దము పాటు ఆంధ్రమహాజనుల సాహిత్యాభిలాషను పెంపొందింపజేశాయి. ఈ జంటలోని శ్రీబాలాంత్రపువేంకటరావు ప్రస్తుత సంపాదకుని (రజని) కి తండ్రిగారు శ్రీవేంకటరావు 1881లో జన్మించారు. శ్రీపార్వతీశం 1882 లో జన్మించారు సరిగ్గా నేటికి ఈ జంటకవులు జన్మించి ఒక శతాబ్దము పూర్తి అయిందన్న మాట। నరసారావు పేటలోను, రాజమండ్రిలోను జరిగిన విద్వత్ సన్మానసభలలో వీరిని ఆంధ్రమహాజనులు వరుసగా కవిరాజహంసలనీ కవి కులాలంకారులనీ బిరుదప్రదానముతో సత్కరించారు.

ఇద్దరు కవులకి జంటకవులుగా కవిత్వం చెప్పడంగాని, గ్రంథరచన చెయ్యడంకాని ఎలాసాధ్యపడుతుందో అనిసామాన్య పాఠకులు అబ్బురపడుతూంటారు. పద్యాలు ఒకరూ, వచనం ఒకరూ వ్రాస్తారనికాని, ఒకరు చెపుతూంటే రెండోవారు వ్రాసేస్తూ ఉంటారనీ, లేద ఒక పంక్తినుంచో ఒకపుటనుంచో ఫలానాపంక్తి దాకానో ఫలానాపుటదాకానో ఒకరువ్రాస్తే, ఆతరువాతిభాగం మరికొంతవరకూ రెండోఆయన వ్రాస్తారనీ, తమ అవగాహనలో ఆజంటలోని ఒక్కొక్కరిస్వభావానికిఅనుగుణంగా

చదువరులు ఊహించుకోవడం కద్దు- ఈ జంటకవుల కవితా గారమే. తన శైశవక్రీడాగారంగా పెరిగిన ఈసంపాదకుని (రజని) ఎరుకలో అట్టువంటి ఊహలన్నీ ఈజంటకు సంబంధించి నంతవరకు వాస్తవానికి దూరమే: భావయిత్రి, కారయిత్రి, ఉభయుల మనస్సుల పాలకడలినీ ఒకేవిధంగా మధించడమూ, అప్పుడు పుట్టుకొచ్చే భావకల్లోలాలనుంచి, ఛందఃకల్ప వల్లీ, భాషామృత భాండమూ, ఉభయకంఠ సమైక్యంలో ఏకగ్రీవజన్యమే అనిపించే కవితా రసపీయూషాన్ని అందించే అద్భుతసన్నివేశాలను ప్రత్యక్షంగా చూసి ఉత్తేజితుడయిన వాడీ సంపాదకుడు: స్వభావతః కల్పనాగాంభీర్యానికీ, మేధస్సుకే అందేవిషయాలకూ తల ఒగ్గేవ్యక్తి శ్రీవేంకటరావుగారు: శ్రీపార్వతీశగారికి రసప్లావిత కరుణాతరంగిత హృదయం; కాని జంటగాసాగించే కవితావ్యాసంగంలో ఒకరిస్వభావాన్ని ఒకరు పుణికి పుచ్చుకుని ఒకరి భావలహరిలో రెండవవారు ఈదగలిగినప్పుడే జంట కవిత ఏకగ్రీవ ధారగా సిద్ధమవుతుంది. ఆతరువాత వారు ఒక్కొక్కరు విడిగా వ్రాసినా, అలవాటయిన ఏకగ్రీవ ధారయే ఎదురవుతుంది.

యౌవనంలో ఒకరికొకరు సమానఉజ్జీలుగా కలిసికొని, కవితావ్యాసంగం ప్రారంభించిన శ్రీవేంకటపార్వతీశ్వరులు తమ కావ్యరచనకు జీవాత్మ పరమాత్మల ప్రణయానుసంధానమునే

ఉదాత్తమైన ఇతివృత్తంగా స్వీకరించినట్లుగానే 1920 ప్రాంతంలో సామర్లకోటలోని భీమేశ్వరాలయపు గర్భగుడి నంటిన డాబాపైని తమ పవిత్రకార్యాచరణకు కంకణం కట్టుకోగా ఒకటి రెండు వారాలలో అపూర్వ భక్తిరసావేశఫలంగా 'ఏకాంతసేవ' వెలువడింది.

'ఏకాంతసేవా' ప్రాగుర్భావం ఆధునిక తెలుగు కవిత్వంలో ఇతివృత్తప్రకియలదృష్ట్యా ఒక పరిణామసంధ్యను సూచిస్తుంది. అవధాన, ఆశు కవిత్వాలవ్యాయామాలనుంచీ వస్త్వాశ్రిత సాంప్రదాయిక వర్ణనాత్మక కవితలనుంచీ, ప్రకృతి, సంఘము విశ్వమునంటి విషయాలను గురించీ, కవి యొక్క అంతరంగం నుంచి వెలువడే ఆత్మాశ్రిత భావచిత్రణమే ఆపరిణామానికి గమ్యము।

'ఏకాంతసేవ' ఇతివృత్తం ముందు వ్రాసినట్లుగా జీవాత్మ గవేషణ- తన ప్రాణేశ్వరుడైన పరమాత్మతో సంయోగమునకై తపించడం। అదిసార్వ జీవికప్రణయగాథ। అది జీవాత్మ ప్రణయము। ఇందులోనాయికయైన జీవాత్మ-చదువరులైన మీలో ప్రతి యొక్కరికీ(స్త్రీపురుష భేదంలేకుండా)గ్రంథకర్తలైన జంటకవులకూ(సంపాదకుడైన) నాకూ అందరికీ ప్రతినిధి ప్రతీక।ఇందులోని ప్రతిఖండమూ ఉత్తమ

పురుషులలో సాగిన నాయిక అనుభవకథనమే! ఆమె ఆధ్యాత్మిక భావములు అనుభూతులు రసోద్రేకములు -ఆమెకు నాథుని సాక్షాత్కారము అకస్మిక తిరోధానము, ఆయనవియోగముచే ఆమె తపించుట కోయిలను, చిలుకను, తుమ్మెదను, దూతికలుగా సహచరులుగా స్వామి అన్వేషణలో తనకు తోడు పడమని కోరుట-అన్వేషణ అంతిమానుభవంగా ప్రణయ దుర్గం వశంకావడం విశ్వమంతటిలో మహత్తమము కంటె మహత్తరుడైన అతని సాయుజ్యప్రాప్తి.

జయదేవ మహాకవి గీతగోవిందమువంటి గేయరూపకమునకు కావలసిన సాంప్రదాయిక పరికరసామగ్రి అంతా ఈకావ్యంలో స్వతఃసిద్ధంగా సమకూరిఉన్నాయి. అయితే, ఆత్మాశ్రితకవితా ధోరణినిసాగే ఆఖ్యానములు–ఒకనృత్యనాటికకో, జానపదగాథాపదానికో సహజమైన భావశబలతా, రసావేశ, లయాత్మకతలతో సాగిపోతాయి! వెలువడిన తొలిదశాబ్దులలో-అందుకే-కొందరు ఆధునిక కవితా విమర్శకుల దృష్టిలో ఈకావ్యం- ఒకరిద్దరికి- అసాంప్రదాయికంగాను, విజాతీయంగానుకనిపించింది. గేయరూపకాల సాంప్రదాయిక పరికరసామగ్రి దేశిసాహిత్యము నుండి జానపద యక్షగాన ధోరణులనుండి స్వీకరించినదేకాని, మధ్య

యుగంనాటి రాచరికపు కొలువు కవితలైన కావ్యప్రబంధ శోర ణులకు సంబంధించినదికాదు అని అవిమర్శకుల దృష్టికి ఆనక పోవడం శోచనీయం.

పరమాత్మపట్ల భక్తుని దాంపత్యప్రేమను చిత్రించిన గేయకవితలు ప్రాచీన తమిళ సాహిత్యంలో నమ్మాళ్వార్ రచించిన తిరువాయ్‌మొళ్షి, ఆండాళ్ రచించిన తిరుప్పావై, తిరుమంగై ఆళ్వార్ రచించిన తిరుమాడల్- దివ్యప్రబంధాలనే వ్యవహారం గల ఈగేయకవితలను నాలాయిరమ్'(నాలుగువేలు)అనే ద్రావిడ వేదంగావైష్ణవులు గౌరవిస్తారు. (8వశతాబ్దప్రాంతం:) శ్రీవేంకటపార్వతీశ్వరుల కావ్యకుసుమావళి సంకలనంలోని శ్రీసూక్తిసుధానిధి- నమ్మాళ్వారుల తిరువాయ్‌మొళ్షికి స్వేచ్ఛానువాదమని చాలమందికి తెలియదు. ఇది 1920-30 ప్రాంతంలో రచించారు. అదేవిధంగా 'సతిపతిభావం'తో దైవమైన చెన్నమల్లికార్జునుడే భర్తగా దాంపత్యప్రేమతో 12వశతాబ్దిలో అక్కమహాదేవి కన్నడంలో రచించిన భక్తిపూర్వక వచనగేయాలు ప్రసిద్ధములు. అయితేఆళ్వారులగేయములైనా, శైవభక్తుల వచనగేయములైనా ఒకొక్కటిస్వతంత్రఖండముగా భాసిల్లేముక్తకములు. ఏకాంతసేవలోని పద్యఖండములన్నీ గేయములుగా పాడదగినవీ, ఒక అనుస్యూతమైన మహేతి వృత్తంలో అంతర్భాగములూను.

క్రీ.పూ.2వశతాబ్ది-క్రీ.శ.2వశతాబ్దుల నడుమ కాలిముదని చెప్పబడే భరతముని నాట్యశాస్త్రంలో ఉపరూపకాల జాపితాలోని 'శ్రీగదితం' అనే నృత్యగేయాత్మక ఏకపాత్రరూపకములనుబట్టి భగవత్ప్రేయసుల దాంపత్యప్రేమ గూర్చిన గేయనాటకప్రద ర్శనలు బహుశాసంస్కృతప్రాకృతములలోను, తప్పకుండా దేశభాషలలోను అత్యంతప్రాచీనకాలం నుండి మన దేశములో వివిధప్రాంతాలలో జనాదరణ పొందుతూండినట్లు తెలుస్తుంది. ఒకేఒక నర్తకి ఆ దేవేరిపాత్రను ధరించి- అమెలక్ష్మీకావచ్చు పార్వతీకావచ్చు- తన నాధునితోసంయోగమునకై ఆమె తపన, వియోగబాధ, దూతీ సందేశము మున్నగుకథా విభాగాలతో ప్రద ర్శితములవుతూ ఉండేవని పాల్కురికి సోముని (13వశతాబ్ది) పండితారాధ్య చరిత్రమునుండీ శ్రీనాధుని (15వశతాబ్ది) పద్యకావ్యాల నుండీ మనకు తెలుస్తుంది, కూచిపూడి సిద్ధేంద్రయోగిరచించిన భామాకలాపం అటువంటి 'శ్రీగదిత' మనే ఉపరూపకమే అని గ్రహించాలి.

బహుశ అందుకేకావచ్చును 'కవిత్వవేది' శ్రీ కె. నారా యణరావు) అనే ముందరి తరానికి చెందిన సాహిత్యవిమర్శకుడు 'ఏకాంతసేవ' లోని నాయికా ధోరణి-దేశిరూప సంప్రదాయన్ని

అనుసరించి ఆవేశపూరితముగా నాయకునితోగాని, సఖులతోగాని చేసిన (గుణాచారి పూనకపు ఊపుతోసాగే) విన్నపాలపట్ల ఓరిమి గాని, మెప్పునుగాని చూపలేకపోయారు, అయితే, తనకు తెలియ కుండానే ఆయన ఏకాంతసేవలో నాయికకు భాగవతంలో భామ వేషంలాగ ఆ ఆవేశమేమిటి? ఆపూనకమేమిటి?) అనివ్రాసిన విమర్శావాక్యాలలోనే 'ఏకాంతసేవ' కు భామాకలాపానికీ గల సాదృశ్యసామరస్యాలని మనకి స్ఫురింపజేశారు. ఇందులోని దేశి ధోరణులు నచ్చకయే కావచ్చు, శ్రీఅక్కిరాజు ఉమాకాన్తంఅనే ముందుతరానికి చెందిన మరోవిమర్శకుడు కేవలపాండిత్యధోరణి లోఏకాంతసేవలో పునరుక్తి, భావస్పష్టత లేని మాటలపులుము తూఉన్నవన్నారు. మధురముగ, మార్దవంబుగా, మంజులముగా మానసానందకరముగా మంగళముగావంటిక్రియావిశేషణాలలోని ఒక్కొక్కమాట అర్ధమునకు ప్రక్కమాటల అర్థముతోగల ఛాయామాత్రవివక్ష ఆయనకుస్ఫురించక పోవడం శోచనీయం.

15 వశతాబ్దపు వంగదేశపు కవి చంద్రుడైన 'చండీ దసు'ను వంగదేశముకోని రాధా కృష్ణ భక్తితత్త్వానుయాయులు ఆదిగురువూ, మూలప్రామాణికుడూ, అయిన గీత గోవిందకర్త జయదేవునకు, తరువాత అంతటివానిగా గౌరవిస్తారు. జయదేవునికి చైతన్య గౌరాంగునకు నడుమ వెలసిన శ్రీచండీ

దానుగేయ కవితలతో ఒకటి ఈఏకాంతసేవలోని 18 వ పద్య ఖండములో ఎంత సాదృశ్యం కలిగి ఉందో చదివిచూస్తే ఆశ్చర్యంవేస్తుంది.

ప్రణయ నగరమున ప్రణయవాటికను
ప్రణయకుటీరమ్ము పచరించుకొందు;
ప్రణయమే సహవాసి ప్రక్కంటనాకు
ప్రణయేతరాసక్తి పరిహరించెదను,
ప్రణయమే దేహళి, ప్రణయమే వలభి,
ప్రణయవిశ్రాంతిలో బడలిక మరతు;
ప్రణయంపు తలదిండు పయితలవాల్చి
ప్రణయంపుశయ్యపై పవళింపు సేతు;
ఆటలప్రణయమే అనుగునెచ్చెలిగ
సరసియౌ ప్రణయాన జలకమ్ములాడి
ప్రణయాంజనమ్ము రెప్పల నద్దుకొందు;
ప్రణయమే ధర్మము ప్రణయమే సేవ,
ప్రణయాంకితమ్ముగా బ్రదుకుసాగింతు;
ముద్దుగా నల్లాడుముక్కు ముంగెంగ
ప్రణయమ్ము నేత్రాల్లు, ప్రణయాంజనమ్ము

కంటికొల్కులరేఖగా దిద్దుకొందు
ననుచు చండీదాసు ప్రణయగీతోక్తి!
(రజని తెలుగుసేత)

తెలుగు 'దేశి' ఛందస్సుకు చెందిన మంజరీ ద్విపద, తేటగీతి, ఆటవెలది నన్నయ్యాభట్టారకుని నాటినుండీ మనకు పద్యములుగా అలవాటయినాగాని, వాటిలో పాటకు, జానపద కథాపదానికీ సహజమైనగేయత్వం గర్భితమై ఉంది; హ్రస్వ దీర్ఘాల సర్దుబాటులో అవిపాటలై వినిపిస్తాయి. మన జంటకవు లూ వీటినే ఏకాంతసేవలో ప్రయోగించారు ఉదాత్తమై నయితివృత్తా నికైతేయేమి జనహృదయాలను సూటిగా తాకే ఛందఃప్రక్రియల కైతేయేమి స్వచ్ఛమైన దేశిసంప్రదాయాలనే మూలాధారాలుగా తీసుకోవడం మన జంటకవుల ఎంపికలోని మౌలికతను వ్యక్తివై శిష్ట్యాన్నీ వెల్లడిచేస్తుంది. 1921 లో పుస్తకరూపములో వెలు వడడానికి ముందు ఈకావ్యం కాకినాడ నుండి శ్రీమతి వింజ మూరి వేంకటరత్నమ్మగారి సంపాదకత్వంలో వెలువడుతుండే 'అనసూయ' అనే మాసపత్రికతో మాసానికొక పద్యఖండం చొప్పున సీరియల్ గా ప్రకటితమయింది. సంపాదకురాలికి ఆమె కనిష్ఠసోదరుడు శ్రీ దేవులపల్లికృష్ణశాస్త్రి పత్రికానిర్వహణలో తోడ్పడుతూ ఉండేవారు. తొలుతటి పరిణామదశలలో మూసి

ఉండిన తమ కవితాశిల్ప కుటీరంలో కొన్ని గవాక్షాలను ఈ జంటకవులు తెరిచారని శ్రీకృష్ణశాస్త్రి తరచు తమ కృతజ్ఞత తెలియజేసేవారు. "ఏకాంతసేవ" వెలువడిన వెంటనే శ్రీరఘుపతివేంకటరత్నంనాయుడు శ్రీపెద్దాడరామస్వామి డాక్టర్ చిలుకూరి నారాయణరావు, డాక్టర్ తేకుమళ్ళ రాజగోపాలరావు వంటి విద్యాధికులా, మేధావులా మన్ననపొందింది. ఆమొదటికూర్పులోను (1922) రెండవకూర్పు (1938) లోను ప్రకటితములయిన శ్రీ పెద్దాడరామస్వామి గారి ఆంగ్లోపోద్ఘాతము, శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రిగారి తెలుగు పీఠిక ఈ మూడవముద్రణలోకూడ, ఈ సంపాదకుని పీఠికకు ముందుగా సగర్వముగా చేర్చుకొన్నాము శ్రీ రఘుపతి వేంకటరత్నం బ్రహ్మసమాజ ప్రార్థన సమావేశాలలో ప్రార్థన ప్రవచనాలలో భాగంగా ఈ ఏకాంతసేవలోని పద్యఖండాలను చదివి భక్త్యావేశ పూరితులై బాష్పార్ద్రనయనుల య్యేవారు. ఈ 'ఏకాంతసేవ' లోని నాయకుడైన పరమాత్మ నిర్గుణపరబ్రహ్మమైన సర్వేశ్వరుడే! అందుకే శ్రీకృష్ణశాస్త్రి తన పీఠికలో. వంగదేశీయులకు రవీంద్రుని గీతాంజలి యెట్టిదో ఆంధ్ర మహాజనులకు ఈ భక్తకవుల 'ఏకాంతసేవ' అట్టిది! అని వ్రాసారు. శ్రీ శాస్త్రివ్రాసిన ఈ వాక్యమును బట్టికొందరు

విమర్శకులు, సాహిత్య చరిత్రకారులు ఆగ్రంథమును, ఈగ్రంథ మునుకూడ చదువనివారు 'ఏకాంతసేవ' గీతాంజలి ననుసరించి రచించిన కావ్యం అనిభ్రమ పడినారు.

రవీంద్రుని గీతాంజలిలోని ప్రతిగేయముగాని పద్యము గాని ఒక స్వతంత్రమైన ముక్తకం! వంగభాషలోని గీతాంజలి లోని కొన్ని గేయములు, నైవేద్య అనే మరొక కావ్యములోని కొన్ని గేయములు చేర్చి ఆంగ్లగీతాంజలి కూర్పబడినది. గీతాం జలిలోని ప్రతికవిత్వము ఒక స్వతంత్రమైన విన్నపము అది భావుకుడైన వేదాంతియైనకవి తన భక్తిని ప్రభువు పట్ల విన్నపాలద్వారాప్రకటిస్తూ, అప్పుడప్పుడు అప్పటికి విదేశీయుల ఏలుబడిలో క్రుగ్గుతూ ఉండిన మాతృదేశంపై భక్తినికూడ ప్రకటించడం కద్దు.

అయితే, 'ఏకాంతసేవను' పోతపోసిన మూసవేరు. ఇం దులో అరవైపైగా విడిపద్యాలున్నా వాటి అన్నిటిలోను అను స్యూతంగాసాగిపోయే ఒకేఒక ఇతివృత్తం ఉంది, అదిసర్వశక్తు డైన పరమాత్మతో జీవాత్మప్రణయకలాపం విశ్వప్రేమికుల

సంయోగ వియోగసంతాప సాయుజ్యములు దీనికిమూలాధారము ప్రోత్సాహకము అన దగిన పూర్వేతివృత్తం ఏదయినా ఉన్న దంటే ముందుగానే మనవిచేసినట్లు అది కూచిపూడిసిద్ధేంద్ర యోగి భామాకలాపమే: అది 'శ్రీగదితము' -అనగా-దేవుని దేవేరి ఏమిచెప్పినది, అనే ప్రాచీనదేశిరూపక ప్రక్రియకులక్ష్యప్రాయము

శ్రీవేంకట పార్వతీశ్వర కవుల సారస్వతప్రచారము ద్వారా వారిచే సంస్థాపితమైన ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయమును 1977లో ఆంధ్ర విశ్వవిద్యాలయపు మాజీ ఉపకులపతులయిన శ్రీ ఎమ్. ఆర్. అప్పారావుగారి అధ్యక్షతలో 1977 లో కాకినాడలో ఆంధ్రప్రచారిణీ పరిషత్తుగా రూపొందించి తొలికుసుమముగా వేంకట పార్వతీశ్వరుల స్వతంత్రసాంఘిక నవల మాతృమందిరమును ప్రకటించి ఇంతవరకు దానికి రక్షకులుగా ఉండి శ్రీమెహెర్‌బాబా భక్తితత్త్వప్రచారము ద్వారా ఆధ్యాత్మిక మార్గానలంబులైన శ్రీస్వామీ సత్యప్రకాష్ మెహెరానందవారి ఆశీః పూర్వకప్రోత్సాహముతో శ్రీతిరుమలతిరుపతిదేవస్థానంవారి ద్రవ్యసహాయంతో తిరిగి మహాజనుల చేతులకు అందబోతూవున్న

మలికుసుమము. ఈ ఏకాంతసేవ మూడవముద్రణకుసంపాదకత్వ బాధ్యతాభాగ్యం మాకు కలిగించినందుకు శ్రీస్వామిజీకీ, ఆంధ్ర ప్రచారిణీపరిషత్తు అధ్యక్షులు శ్రీబాలాంత్రపువేంకటకృష్ణరావు గారికి ముఖపత్రచిత్రము, జంటకవుల చిత్రము బ్లాకుల వినియోగమునకు అనుమతించి ద్రవ్యసహాయము చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ కార్యనిర్వహణాధికారులు శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ గారికిప్రస్తుత కార్యనిర్వహణాధికారులు శ్రీ జి. కుమార స్వామి రెడ్డి గారికి మా కృతజ్ఞతా పూర్వక నమోవాకములు.

1982 జూలై 19/20 బాలాంత్రపు. రజనీకాంతారావు

9, ఆఫీసర్స్‌కాలనీ, కపిలేశ్వర నగర్. తిరుపతి.

INTRODUCTION

MAN has from the earliest times of antiquity been incurably religious;and though, either from the allurements of iniquity or the encrustations of indifference, for a time entirely oblivious of his high destiny he has never been able to remain the "finished and finite clod, untroubled by a spark." The ceaseless yearning for a greater and a yet greater perfection is the "fine innuendo" by which the soul has always asserted its larger claim. St. Bernard has defined man as capacity for the Infinite." Religious experience in every age has affirmed "that there is no repose for the mind except in the absolute, for feeling except in the Infinite, for the soul except in the Divine.' The spiritual auto-biographies of the world's saints and mystics abound with instances where the human soul in its godless march has been unsuspectingly arrested by aggressive grace of God which, dancing in the beauty of a flower or darting through the flash of lightning smiling on the cheeks of a

baby or beaming through the tears of a mother, winning by the charms of love or subduing through the desolation of sorrow has profoundly disturbed it, firmly possessed it, steadily transformed it and finally appropriated it. The "wistful eyes of life" are therefore continually set towards a vision that is alike its home and its heaven. And the gravitation of the soul which draws it towards this home and heaven is love the Poet prophet Wordsworth. has therefore sung "Our destiny our being's heart and home is with Infinitude and only there." And the greatest devotees have every where instinctively realised the inadequacy of ascetic practices and external disciplines and found the fulness of s iritual satisfaction in the beatitudes of love its flights and its profundities, its ecstacies and its exaltations Thou hast made us for Thyself and our hearts shall know no rest from Thee." so sings St. Augustine And Rabindranath Tagore proclaims the supremacy of faith over mere works, of love over moral laws when he sings "They come with their laws and codes ... d me fast; but I evade them ever, for I am

only waiting for love to give myself up at last into his hands" The Sufi mystic Mirza thus expresses his experience.

This is the banquet-house of infidels and all within
are intoxicated
All, from enternity's dawn to the day of doom. in
astonishment lost!
Depart then from the cloister. and towards the
tavern bend thy steps
Cast away the cloak of the darwish, and don thou
the libertine's robe!'

Thus inebriated with love, every devotee has plunged into deeper and deeper profundities of the Supreme Being. And love has such wonderful potency tha' when a soul is possessed with it, not merely "covereth' but annuls, entirely annihialates, completely transforms. mysteriously alchemises "multitude of sins." Hence it is that the love - intoxicated poet sings:

"The spirit of the worm beneath the sod,
In love and worship blends itself with God."

Yes; the spiritual experience of man has everywher·

been this; "God is love; and he that dwelleth in love dwelleth in God."

In its mystical adventures, the human spirit has soared to the highest altitudes of spiritual exaltation in the quest of the Lord as the Spouse Divine of the human soul. "Thy name is as ointment poured forth; therefore do the virgins love thee." So sings Madam Guyon to whom religion is but the marriage of the human soul with the Divine Soul. And in our own country, the Vaishnavite devotees have ever typified the eternal relationship of the human soul with the Divine soul in the happy imagery of the ecstatic love of Radha and Krishna. Religion may begin in the fear of the Lord; it may pass through the discipline of obedience to law; it may ripen into the trusting attachment of the child to the Divine Mother; but it reaches its climax in the beatitudes of conjugal love, in the eestasies of bridal atonement, in the raptures of spousal union. And Yogis and mystics and sufis all over the world have worked themselves into the sex of the woman and mirrored

forth their high spirituality in the absorbing ques of the Celestial Bridegroom' in the mid-night tryst with the Lord of Brindavan, in the enraptured com munion with the Heart-Ravisher. And all the para phernalia of kisses and embraces' of perfume and zephyrs, of ihe wine and the flute, of the rose and the lotus, of the bulbul and the kokila are only the imagery which signity the throb of expectancy or the tiiill of enjoyment, the anguish of the quest or the ecstasy of realisation the torture of separation– or the transport of union.

Of such spousal consummation 'Ekanta Seva' is a most superb and inspired Epithalamiun. As the allegory is unfolded, the song progresses through the whole gomut of spiritual emotions poured forth with the vividness and spontaneity of enJoyed bliss. In the very begnning is a fundamental fact of mystic experience. namely, that even as in physiccal life it is the mother that starts the little child on the process of drawing nourishment ftom the bosom of love, so, in spirit ual life it is the g race of God

which starts the soul on the Quest for the Infinite The Lord reveals himself to the soul merely to disturb its love. But even before the soul has recovered from the embarrassment of this sudden revelation from the intoxication of this ravishing vision, the Glory is withdrawn, the Beauty becomes veiled; and the soul as it wakes up feels an aching void within and without. But the thirst has been' induced the longing has been awakend; and the soul borne up by the consciousness of its destiny, sustained by the knowledge of its invaluable birthright, starts on a long and arduous quest;- not the quest of the trembling criminal for a doubtful Pardon but the quest of the lonely wife for her concealed Lover. The flying swallow, and the passing breeze are commissioned with message of love, of languishing love. The sins of the past are recollected – the sin of comprehending in thought the unfathomable Profundity' the sin of enshrining in the heart the Immeasurable Reality, the sin of stepping back in startled bashfulness at the sudden comming of the Lord

the sin of self-forgetting in a delirium of Joy at the blessed vision. But the anguish of desolation is soul-deep. the longing for the Lord is irrepressible and the Quest is renewed with a determined purpose to fathom the depths of Love. to explore the recesses of Peace, to scale up the heights of Holiness, to bombard the citadel of joy, that the Lord might he captured from the retreats and reveries of his inaccessible Transcendence. And the poem hastens through the excitements of coming union. the anticipations of prospective bliss, on to the Beatific Vision in the final canto,—a most impassoned out pouring of god intoxication which for its rapture of inward realisation, its ecstasy of mystic transport stands perhaps unsurpassed, if at all equalled in modern mystic literature. The grandest verity of spiritual life is here ouce again illustrated, thy opening and his entering are but one moment. And the joy and thankfulness are overpowering that at lost, not as the reward of paltry discipline, but as, the triumph of torrential grace, the little stream as swa-

loed up inio the Vast Ocean the flickering ray is resumed in to the Central Effulgence, the feeble note is caught up in to the Universal symphony' the eternally pre-ordained mergence of the soul in the Over-soul has at last been realised. And as the little rain-drop is evolved into the shining pearl, the dull carbon is transfigured into the brilliant diamond. the vile worm is metamorPhosed into the glorious conch, even so, the pro igal is reclaimed into the beloved child, the sinner is baytised into the rejoicing saint, men's nothing perfect is mystriously transformed into God's all-complete And then follows a sudden dilatation of consciousness. The soul that has realised God has the Indwelling Inspirer, beholds him also as a Besetting Pr sence. The alouds are the mantle that deck His boy; the stors Sre tne pearls thet make up His garland; the sky is the abode where His maj sty is unveiled; the earth is the desestal for the resting of His feet. Oh, wha oan doscribe the transcendent grandeur of the Lord- Who can praise the surpassing glory of the Surp?

assing glory of the Supreme Being? Words are frail and fall off, thought is stupefied and turns away Imagination trembles and reels back in the attempt to describe Inconceivable Reality, to grasp Absolute Perfection, to limn forth Rrvishing Beauty, to glorify Inexhaustible Love. The 'initiated' alone know; the 'elect' alone enjoy. And of such a chosen soul, the blessed bride of the Lord of Love, he only prayer is that the Lord may vouchsafe ever to let abide in Him and grant unto it the precious bleseing, the valued plivilege, the indescribable delight, the rapturous exPerience, the ravishing His love, proclaiming His glory, fulfilling His Will, establishing His Kingdom through tlme and eternty. Such is the niystic experience, such the inspired message of these marvellous.

TWIN—POETS !

COCANADA,
Sept, 27, 1922.

P. Ramaswami.

పీఠిక

తిరుగ నీ నాఁటి కాంధ్ర సారస్వతమునకు వసంతోదయమైనది: నవజీవనము కలిగినది; నూతన రామ యకము చేకూరినది. పల్లరుల కొక క్రొత్త సౌకుమార్యము, చివురుల కొక క్రొత్త మెత్తందనము, ప్రసవముల కొక క్రొత్త కమ్మందనము, మక రందమున కొక క్రొత్త మాధుర్యము కలకంఠమున కొక క్రొత్త కంఠసర్వము- ఈవసంతము వనలక్ష్మికొక క్రొత్తశోభ, ఒక వింత సౌందర్యము, ఒక యపూర్వ లావణ్యము!!! ఆంధ్ర సారస్వత చరిత్రములో నొక నూతనశకము ప్రారంభమైనది. కవులు బయలు దేరినారు; ప్రాఁతకవులవంటి వారు గారు; గాన మొనర్చుచున్నారు; వెనుకటివారివలెఁ గాదు. విషయములో మార్పు; రీతిలో మార్పు, స్వరములో మార్పు; ఔను. కాలము మారినపుడు, కాలముతోఁ బరిస్థితులన్నియు మారినపుడు, కవిత్వము మాత్రము మారకుండునా?

౨

ప్రాచ్య పాశ్చాత్య నాగరికతా సమ్మేళనము వలన మన వారు క్రొత్తవారైనారు. వీరికి గొన్ని నూతనాశయములలవడినవి. వీరిలోఁ గొన్ని విచిత్ర లక్షణములు కనుపట్టుచున్నవి. కవులలోఁ గూడ నంతే. ఆంధ్రకవులలోఁ గూడ నంతే. వీరుపాశ్చాత్య సారస్వత పఠనము చేయనక్కఱలేదు; చేయకున్నను మారి పోవుచున్నారు; మారిపోవుచున్నట్టు లెరుగకయే మారిపోవుచున్నారు. మారిపోవుట తప్పక మారిపోవు చున్నారు; వాతావరణముతో మారిపోవుచున్నారు. ఎట్లు?

నవ్యకవులకు స్వేచ్ఛ ప్రాణము. వీరు ప్రాణమైనఁ గోల్పోవుదురుకాని శృంఖలముల ధరింపరు. వీరికిఁ బ్రాణముకన్న గానము తీపు– సంకెలలలో సంగీతమా? కట్టుఁబాటులోఁ గవిత్వమా?

మఱియొక చిత్రము. వీరాకరికై కవనము చెప్పరు. వీరికి యశ మక్కఱలేదు: ధనధాన్యములపైఁ గోర్కెలేదు; ఇతరులానందింతురా యను నాతురతలేదు. వీరుగానము చేయుదురు ఏల

యన- గానము చేయవలయుఁగనుక చేయుదురు. పాడుట వీరి కూపిరి పీల్చుట, విడుచుట- ఏల పాడుదురో వీరే యెఱుఁగరు; చందమామ యేల చంద్రికల వెదచల్లును? పూవులేల తావుల విరఁజిమ్మును? నీర మేల పారును? తెమ్మెర లేల విసరును? కోయిల యేల గొంతెత్తిపాడును? పరులఁ దనియించుటకా? తన బాగునకా? పాడకున్న బ్రతుకు గడవకా?

వీరు ప్రకృతికిబిడ్డలు. ఆమె యొడిలో నిద్రింతురు; ఆమెకడ మాటలాడ నేర్తురు; ఆమెతో మాటలాడ నేర్తురు; ఆమె స్తన్యముఁ గ్రోలుదురు: ఆమెతో నాటలాడుకొందురు; ఆమెను గౌఁగిలింతురు; ఆమె చిఱునవ్వే వీరికి వెన్నెల. ఆమె పలుకులే వీరికిఁ గోయిల కూతలు. ఆమె వదనమే వీరికిఁ జంద్రమండలము ఆమె చూపులే వీరికిఁజుక్కలు, ఆమెయే వీరికి సర్వస్వము ఆమె పాడును; గర్జించును; ఆమె నవ్వును; బొమముడి నేయును

ఆమె కౌఁగిలించును; దండించును. ఎటులైన నామెను వీరు విడువరు. వారిదములు, భూరుహములు, పులుఁగులు, పువ్వులు, మధుపములు, మారుతములు, నక్షత్రములు, నదులు వీరికిఁ గూరిమి నెచ్చెలులుఁ ప్రాణబంధువులు.
మఱియు వీరు ప్రకృతిని సులోచనములతోఁ జూడరు; కనులతో గాంచుదురు; వీరు ప్రకృతికి దూరముగఁ దొలఁగిపోరు; చెంతఁ జేరుదురు. వీరి ప్రకృతి పుస్తకములలోని ప్రకృతికాదు; వీరుఁ ప్రతినిమిషముఁజూచి ప్రేమించు ప్రకృతియే.

కనుక వీరికి విశ్వమునఁ బ్రేమింపఁదగనిది, గౌరవింపఁదగనిది, వర్ణింపఁదగనిది యెయ్యదియు లేదు. ఘనాఘనగర్జనము, కప్పకూఁత, కలకంఠరుతము, కాకియఱపు, కంజాతము గడ్డిపోచ మృగరాజము; మూషికము- అన్నియు వీరికి సమానములే. అన్నిటిలో వీరు సౌందర్య మరయుదురు; అరసి యానందింతురు

ఆనందించి గానముచేయుదురు; "సుందరమగు వస్తువే సంతతానంద దాయక" మని (A thing of beauty is a joy for ever Keats) గంతు లిడుదురు. షేక్స్పియరన్నటుల వీరికిఁ బాదపములు భాషణములు; సెలయేళ్ళు పుస్తకములు; శిలలు ధర్మోపన్యాసములు. వర్డ్సువర్తను కవి వ్రాక్రుచ్చినరీతి నెట్టి చిన్న పూవైనను వీరి హృదయముల గంభీరభావములను బుట్టించి కన్నీరుఁ గురియింపఁజేయును.

To me the meanest flower that blows can give
Thought that do often lie deep for tears.

మఱియు వీరికి సార్వభౌముని గాథవలెనే సామాన్యుని కథ కూడ వర్ణనీయము. నిరుపేద నిట్టూర్పు, కలుషాత్ముని కన్నీరు, చిన్నిపాప చిఱునవ్వు కన్నతల్లి కంటిచూపు, కాపుకన్నె కలికి వలపు- ఇయ్యవి కూడ వీరికిఁ బ్రబంధము రచియింపఁదగు విషయములే; ఒక్కొకదానిపై నొక్కొక కావ్యము విరచింతురు

ఇట్టి వీరి కవిత్వమునకుఁ బ్రధానలక్షణము లెవ్వి? భావనాశక్తి (Imagination); బుద్ధిసూక్ష్మతకాదు; దానికంటె ఘనతరము భావనాశక్తి. ఇది కనఁబడని వస్తువులఁ గాంచఁగలదు. వినఁబడని ధ్వనుల వినఁగలదు. పోవలేని ప్రదేశములకుఁ బోఁగలదు. దీని స్వచ్ఛంద విహారమునకీ విశాల విశ్వము చాలదు. ఒకసారి తారకాకాంతలతోఁ దాండవ మాడించును; ఒకసారి మున్నీటితరఁగలలో ముంచివేయును; ఇంక నొక్కసారి పవనునితోఁ బరువెత్తించును; మఱియొక్కసారి వారిదములపైఁ బ్రయాణము చేయించును; ఇపుడు సుమములతో సౌరభములఁ గురియించును; ఇపుడు మధుపములతో మకరందముఁ గ్రోలించును సెలయేటితో గలగల మనిపించును; పులుగులతోఁ గలకల పాడించును; బిచ్చగానితోఁ దిరిప మెత్తించును; రాజాధిరాజుతో

సింహాసనారూఢుఁ జేయును. పాపాత్మునితో బాష్పములఁ బ్రవ
హింపఁ జేయును; భక్తుని బ్రహ్మసాయుజ్యము నొందించును.
స్వరములో నేమున్నదో, సంచారములో నేమున్నదో, శిరఃకంప
ములో నేమున్నదో, చిఱునవ్వులో నేమున్నదో, హస్తచాల
నములో నేమున్నదో, యపాంగ వీక్షణములో నేమున్నదో,
యియ్యదియే కవికిఁ దెలియఁబఱచును. మనస్సులో మనస్సును
జూపించును. హృదయములో హృదయమును వ్యక్తపఱచును.
ుబ్బు, గాలి, పక్షి తుమ్మెద మున్నగునవి దీనిజాతిలోనివే. దీనికి
ాలముతోఁ బని లేదు; స్థానముతోఁ బనిలేదు; ఃయసుతో
నిలేదు; వస్తుతారతమ్యముతోఁ బనిలేదు. 'బురదలోఁ బొరలు
టకముకూడ నీశ్వరసేవఁ దలయెత్తుచున్నది' అని షెల్లీ
ంటించినాఁడు.

The worm beneath the sod
May lift in homage of the God

రవీంద్రనాథుఁడు చాటినట్లు కాటికిఁ గాలుచాచిన కవి సర్వసమ
వయస్కుఁడే.

All have need for me; and I have no time to brood over the after- life. I am of an age with each, what matter if my hair turns gray.

భావనాశక్తియే కవిని నూతన పథముల విచిత్రగతుల
నడిపించును. అందువలననే యొక మహాకవి వెఱ్ఱివానిని,
బ్రియునిఁ, గవినిఁ గలిపి ముడిపెట్టినాఁడు.

The lunatic, the lover, and the poet
Are of imagination all Compact

వీరు గాలిలో మేడలఁ గట్టుదురు;ఆకృతులఁ గల్పింతురు
ఆయాకృతులకు నామకరణ మొనర్తురు; నివాసస్థలము నిర్మిం
తురు. శ్లేక్కుఁను వెఱ్ఱివాడని లోకము నిరసింపలేదా:

కాని యీకవుల భావనాశక్తి వెఱ్ఱివాని వికృత కల్పనా సామర్థ్యముకన్న మిన్న. మఱియు నున్నత హర్మ్యముల వర్ణించుచు 'నక్షత్రములు సౌధ గవాక్షముల లోనికిదూరి యచటి పిల్లలకు నాటవస్తువులైన' వనుట వికృత కల్పన. "ప్రద్యుమ్నుఁడు చిలుకచేఁ బ్రియురాలికి సందేశముఁ బంపె' ననుట భావనాశక్తి. మొదటిదానిలో గొప్పలేదు; రెండవది కవిత్వమున కుండవలసిన ముఖ్యలక్షణములలో నొకటి.

ఈ భావనాశక్తి ప్రతిమానవునికిని గలదు. అట్టిచో నందఱును గవు లౌదురా? కారు. దీనితో నితరపరికరములు కావలయును. సౌరభము వెదఁజిమ్ముటకు సమీరము కావలయును తళతళ ద్యుతుల మెఱయుటకు వజ్రమునకు సానతాయి కావలయును.

తన్మయీ భవన యోగ్యత, భావోద్రేకము (Emotion) దీనికిఁ దోడుగావలయును. కవి నొక విధమగు నుద్రేకమూగింపవలెను; ఒక యావేశ మావహింపవలెను. దుఃఖమో, మోదమో కోపమో, వలపో, యీర్ష్యయో, భక్తియో, యతనిని మార్చివేయవలెను. అతనిచే నతనినే మఱపింపఁ జేయవలెను. అట్టి సమయమున నతఁడు వలవల నేడ్చును; పక పక నవ్వును; పిచ్చి కేకలిడును; పాడును; నృత్యము చేయును.

'బాజాలురా నాన్న బాజాలు,
బాజాలురా నాన్న బాజాలు,
బాజాలుతో వచ్చె పల్లకీ అదుగో.

పల్లకీలో ఉంది పార్వతీదేవి.
పార్వతీదేవికీ జేజేలుపెట్టు
బాజాలురా నాన్న బాజాలు
బాజాలు వచ్చాయి బాజాలు'

అని గంతులిడు చిన్నబిడ్డ కొంతవఱకుఁ గవియగుచున్నాఁడు.

"ఎందుకై తే వుంచినావో బందిఖానాలో"

అని మొఱపెట్టు రామదాసు కొంతవరకుఁ గవి యగుచున్నాఁడు.

'జుట్టులో పువ్వులూ పెట్టుకున్నావా,
ముత్యాలజూకాలు పెట్టుకున్నావా,
గజ్జెల్లమొలతాడు కట్టుకొన్నావా,
వచ్చి ముద్దియ్యావే వరహాలతల్లీ'

అని వాత్సల్య పరవశయై పాడు తల్లి కొంత వఱకుఁ గవయిత్రియగుచున్నది.

కంటికీ కాటు కెట్టి, కడవ చంకనుబెట్టి, కన్నీరు

కడవ నిండెనుగదరా, చల్ మోహనరంగా,
నీకు నాకు జోడు అయితే, మల్లెపూల తెప్పగట్టి,
తెప్పమీద తేలిపోదాం గదరా చల్ మోహనరంగా,
అని గాన మొనర్చు ప్రణయ స్వరూపిణియగు పల్లెపడుచు కొంతవరకుఁ గవయిత్రి యగుచున్నది.

'జీరంగి నీలయేణీ! నిలసి మాట్లాడవే
నిలసి మాట్లాడవే, కలిసి ముద్దులియ్యావే
పలుకనైన పలకవే: పంచదార చిలకవే''
అని తన ప్రేమోద్దేశము వెలువఱచు శబరకుమారుఁడు కొంతవఱకుఁ గవి యగుచున్నాఁడు.

'రెండుకాళ్ళులేవు నారాయణా,
రెండుకళ్ళులేవు నారాయణా,
కట్ట గుడ్డలేదు నారాయణా,
కుడువకూడూలేదు నారాయణా,
నిలువ నీడాలేదు నారాయణా''
అని దైన్యముగా విలపించు భిక్షుకుఁడు కవివలె

దుఃఖతన్మయత్వము నొందుటలేదా? కవిత్వమునకుఁ గావలసినది భావనాస్ఫోరకత్వము, (Suggestiveness)హృదయాకర్షణము రసోజ్జృంభణము.

కాని యిట్టిపాటలకు సారస్వత చరిత్రములో శాశ్వత స్థానము, గౌరవస్థానములేదు. ఏలయన- వీనిని బుస్తకమునఁ జదివినప్పుడొక విలక్షణమగుగానము వెలువడదు; పాడినప్పుడే యివి బాగుగ నుండును. వీనిలో నొకకొఱఁత గలదు. చక్కని పదములులేవు; కూర్పులేదు: కవిత్వమునకు ఛందోబద్ధమగు మనోహరశబ్ద సముదాయముకూడఁ గావలయును.

కాని కేవలము గణయతి ప్రాసనియమములు నిరర్థకములు; అస్వభావాలంకారము లనావశ్యకములు.

“కలము పట్టినవారెల్లఁ గవులు కానేరరు. హృదయ భావముల వెలువఱు ·కున్న, నుచితరస పోషణముఁ గావింపకున్న నది

కవితగాదు. అష్టాదశవర్ణనములు, తలదిరుగఁజేయు కల్పనలు, బంధములు, పద్యములోఁ బద్యములు, ద్వ్యక్షరత్ర్యక్షర ప్రాసములు నిట్టివిచిత్ర శబ్దచమత్కృతు లన్నియు వ్యర్థవాక్యావళీ విడంబనమే కాని మనోహరకవితాగానము కాదు. సంగీతమునందేమి, చిత్రలేఖనము నందేమి, కవిత్వమునందేమి, ద్వివిధములు కలవు. నయనములకో, శ్రుతిపుటములకో యానందము గలుగఁజేయునవికొన్ని- హృదయమును దన్మయత్వములో ముంచివేయునవి కొన్ని- రవివర్మపటములు మొదటిజాతిలోనివి, అవనీంద్రనాథ టాగూరు చిత్రములు రెండవజాతిలోనివి: కంఠమాధుర్యము లేని సంగీతశాస్త్రజ్ఞుల రాగాలాపన మొదటిజాతిలోనిది, గవాయిపాట రెండవజాతిలోనిది. వసుచరిత్ర మొదటిజాతిలోనిది; భాగవతము రెండవజాతిలోనిది. ఆంగ్లేయ సారస్వతములో 'పోపు' కవిత్వము మొదటి జాతిలోనిది. షెల్లీ(Shelley)

కవిత్వము రెండవజాతిలోనిది. మొదటి రకముకంటె రెండవ రకము వేయిరెట్లు ఘనతర మని నా నమ్మకము,

అదియుఁగాక భావనాశక్తి యున్నపుడు తన్మయీభవనయోగ్యత కలిగినప్పుడు పదము లప్రయత్నముగ (Spontaneit)దొరలు చుండును. కవి వ్రాసినటుల:—

భావనాబల మున్నది ప్రకృతియున్న
దిష్ట ముండినఁ బదముల కేమి కొఱత?

'నదీనదపదములు, కాసారపదములు. కేదరపదములు సైకతపదములు, ఆశ్రమపదములు ఆరామ పదములు, పట్టణపదములు' అన్నియుఁ బదములె. అందువలననే యీపరికరము లన్నియు సమకూడినపుడే పద్యములు వ్రాయవలెనని కొందర మదురు. యుద్ధనిధిసభలకో, కాంగ్రెస్సుసభలకో, యే దొరగారి మీఁదనో, యేసాహేబుమీఁదనో, యేసెట్టి మీఁదనో

యరగంటలో మొదటి యక్షరములఁ జదివినచో నామము వచ్చునట్లును, దుదియక్షరలఁ జదివినచో దీవన వచ్చునట్లును 'తయారు' చేయు పద్యములు పద్యములుకావు. సాధన సామగ్రి యంతయును సమకూడినప్పుడే రచించు కావ్యములు మహోత్కృష్టములై యాచంద్రార్కముగ విరాజిల్లును.

తన పాటకన్నఁ గవి గానమే హాయిగానున్న దని కోయిల యనుకొనుచున్నట్లు టెనిసను మహాకవి వ్రాసినాఁడు.

"..The nightingale thought
I have sung many songs but never a one sogay
For he sings of what the world will be
When the year have died away"

అట్టికవన మీశ్వరవర ప్రసాదమే, దాని సౌరభము నాఘ్రాణించుటకుఁ గవిరాజచక్రవర్తి యగు నాతఁడే తనయూర్పు

నట్టియాపునని యొకకవి కుమారుఁడు గర్వముతోఁ జాటినాఁడు.

God holds his swift enchanted breath
To catch the fragrance on the wind.
'Narendranath Chattopadhyaya'

ఏకాంతసేవ యట్టి మహాగ్రంథములలో నగ్రస్థానము నలంకరించు వానిలో నొకటి కవనమున కుండ వలసిన లక్షణము లన్నియు నిద్దానికీ సంపూర్ణముగఁ గలవు. నూతనాంధ్ర సారస్వతములో నిట్టికావ్యము వేఱొకటి లేదని నా నమ్మకము.

ప్రభాతసమయమునఁ బ్రియురాలగు భక్తుఁడు హృదయేశ్వరునిఁగూర్చి కోయిలయై గొంతెత్తి పాడుట; కళ్యాణగీతితో నవశయై చిక్కినకలకంఠిని గరుణించిన కళ్యాణమూర్తి కనుమొఱంగుటచే, దుర్భర విరహానలములోఁ బరితపించు నామె ప్రణయాధినాథుని సందర్శనమునకై ప్రార్థించుట; "ఆత్మేశుతో నైక్య మందక యున్న నొక్కింతసేపైన నోవని యామె

ప్రణయస్వరూపుని బట్టి తెచ్చుటకుఁ బ్రణయపవనంబు లోపలి పుష్పరథములో ‘భ్రమరమే బాసటగా బయలుదేరుట: పదిలమగు పాణిద్వయముతో, నిశ్చలమగు నేత్రయుగముతోఁ, జెదరని చిత్తముతో, స్వామి నర్చించు ‘పూజాద్రవ్యసమితితో’ నామె యాయత్తయై యుండుట. ‘శ్రీపుష్పయోగసంసిద్ధి’ చేకూరుటయు యుగ యుగంబులనుండి మ్రోఁగుననంత విశ్వగానము-’ నిత్య నూతనగానము- మఱలఁ బాడినదే పాటగా నామె పాడుట.... ఇయ్యది

‘మధురముగ, మార్దవంబుగా, మంజులముగ

మానసానందకరముగా, మంగళముగ

మధురపదజాలముతో మనోహరముగ వర్ణింపఁబడినది;

నెమ్మి నెఱజాణ లాటకత్తెలుగా, కోయిలలు తోడిగాయకులుగాఁ దేఁటిరొద శ్రుతిగా, నందన వనమునను, మందాకినీ తీరమునను, ప్రభాతసమయమునను, చంద్రికా (పులకిత) యామినులను, నింగిపై నీలాలపేరు ప్రేలునట్లు, విశ్వమంతయు వెన్నెలతీఁగ ప్రాఁకునట్లు, దిక్కు లన్నియు దివ్యగానములతో నిండునట్లు, ప్రకృతియంతయుఁ బరవశ యగునట్లు' ప్రవిమల భక్తియుక్తుఁడైన భక్తుఁడు పరమేశ్వరునిఁ గూర్చి పాడుప్రణయగీతము, ఇది భాగవతమువలెనే పఠింపఁదగినది! ప్రేమింప దగినది శిరసా వహింపఁ దగినది.

వేయేల? ఇది విమర్శనాతీతము. వంగభాషకు రవీంద్రుని గీతాంజలి యెట్టిదో, మనయాంధ్రమునకీ మహాకవుల- భక్తుల యేకాంతసేవ యట్టిదని నాయభిప్రాయము.

దేవులపల్లి కృష్ణశాస్త్రి.

ప్రభాతసంగీతము

నాంది

శ్రీవిలాసంబుతోఁ జిద్విలాసమున
కర్థతాత్పర్య సమాశ్లేష మయ్యె
సుకవిగీతములతో శ్రుతిగీతములకు
షడ్జపంచమనాద సమ్మేళ మయ్యె.
నరుణరాగరంబుతో నాత్మరాగమున
కనురాగకరుణాసమాయోగ మయ్యె
నిరుపమానూన నిత్యకళ్యాణ
శోభామయంబయ్యె సూర్యాభ్యుదయము.

కనకధారలఁ జిమ్మి కరములు సాఁచి
సరసులహృదయంబు జల్లనిపించె
నవనవామోదగంధవహంబుఁ బఱపి
కమలజాండం బెల్ల గమ్మనిపించె
సుప్రభాతప్రభా స్ఫూర్తిఁ గాన్పించి
యఖిలజగంబు నాహో యనిపించె
నిరుపమానానూన నిత్యకళ్యాణ
శోభామయం బయ్యె సూర్యాభ్యుదయము
సుమనోరమం బయ్యె సురభిళం బయ్యె
ప్రసన్నంబు బయ్యె సురుచిరం బయ్యె
శుభదాయకం బయ్యె సుఖకరం బయ్యె
శోభామయంబయ్యె సూర్యాభ్యుదయము.

ఏకాంతసేవ

నామెలంగుతోఁట నామాటలోఁదేట
నావరాలకొంగు నావెలుంగు
నావయాళితేప నాచూపులోఁబాప
నిలుచుఁగాక! తన్నుఁ గొలుచుదాఁక.

౧

ప్రకృతి యదియేమొ రాగసంపన్న మయ్యె!
భావ మదియేమొ యానంద భరిత మయ్యెఁ
చిత్త మదియేమొ ప్రేమసంసిక్త మయ్యె
దేహ మదియేమొ సాత్త్వికాధీన మయ్యె
విభుని శ్రీపాదములఁ గొల్చు వేళయేమొ?
రమణు నేకాంతసేవకు సమయ మేమొ
చిమ్మచీకటిలో వెల్గు చిగురుతెత్త
మోడ్పుఁగమ్మలలోఁ దెల్వి మొనలు దేర
హృదయకేదారమునఁ గోర్కు లిగురు వెట్ట
భావసహకారమునఁ బ్రేమ పల్లవింప
వరమనోహరపంచమ స్వరము నెత్తి
పాడవేమమ్మ కోకిలా! పాడవేమొ?—

౨

అలరునెమ్మేనఁ జందన మలఁదినట్లు
కనులఁ గపురంపుఁగాటుక నునిచినట్లు
చెవుల నమృతరసంబును జేర్చినట్లు
జిహ్వపైఁ దేనెసోనలఁ జిలికినట్లు
ఘ్రాణములఁ గమ్మతావులు గ్రమ్మినట్లు
ఆత్మ కేమేమొ యుద్బోధ మగుచునుండెఁ
బ్రాగ్గృహద్వారఘంటారవంబుతోడ
మింటిఘంటారవంబులు మేళగించె
ఘనతరంబైన యుదయరాగంబుతోడ
నాత్మరాగ ప్రభాపుంజ మైక్యమయ్యె
భావవిద్యుల్లతాప్రదీపంబుతోడ
భాను దివ్య ప్రభారాశి లీనమయ్యెఁ

ప్రముదితప్రాణపవనాంకురములతోడ
సలలితోదయపవనముల్ సంక్రమించె
విభుని శ్రీపాదములఁ గొల్చు వేళ యేమొ?
రమణు నేకాంతసేవకు సమయమేమొ?
స్వర లహరిలోన నమృతంపుఁ దరఁగ లెగయఁ
జల్లఁగా రాగవల్లరి పల్లవింప
వరమనోహరపంచమ స్వరము నెత్తి
పాడవేమమ్మ కోకిలా! పాడవేమొ?—

౩

గగనకల్లోలినీతరంగప్రభూత
మృదుమృదంగారవంబుతోఁ బదనుపఱచి
భ్రమరసుందరి పద్మాసనమునుండి
హాయిగా నప్పుడే శ్రుతి వేయుచుండె

శ్యామసుందరమోహన జలదమూర్తి
యెచటఁ. గన్నులఁబడియెనో యేమొకాని
యప్పుడే వింతగాఁ బురి విప్పుకొనుచు
నెమ్మి నెఱజాణ నృత్యంబు నెఱపు చుండె
బ్రమసి యటుఁజూచియిటుఁజూచి తమకమడర
గలికిపలుకుల గోరవంక కులుకులాఁడి
వింతయొయ్యారమునఁ జెవి చెంతఁజేరి
చిలుక చెలితోడ నేమేమొ చెప్పుచుండె
విభుని శ్రీపాదములఁ గొల్చు వేళయేమొ?
రమణు నేకాంతసేవకు సమయమేమొ?
గళము సవరించుకొని నూత్నగతులు మెఱయ
లోకమోహనుమీఁదిసుశ్లోకములను
వరమనోహరపంచమస్వరమునెత్తి
పాడవేమమ్మ కోకిలా పాడవేమె?

౧

ఏదో విద్యుత్ప్రభాపుంజ మిపుడు దోఁచె
నేదో భవ్యవాద్యస్వన మిపుడు దోఁచె
నేదో సుకుమారమారుత మిపుడు దోఁచె
నేదో దివ్యపరిమళ మిపుడు దోఁచె
గనులు తమకించె హృదయంబు కదలఁబాఱె
మేను పులకించెఁ బ్రాణంబు లీనమయ్యె
విభుని శ్రీపాదములఁగొల్చు వేళయేమొ
రమణు నేకాంతసేవకు సమయమేమొ
అలరుఁ గెందమ్మికొలనిలోఁ జలువనీటఁ
బావనస్నాన మొనరింపఁ బోవుదాఁక
శ్రీమనోహరపాదాభిషేకమునకు
దివ్యతమతీర్థకలశంబుఁ దెచ్చుదాఁక

ప్రభునిబూజించుటకు మృదు పత్రములను
గాంచనసుమంబులను సేకరించుదాఁకఁ
ప్రాణవిభునామమంత్ర జపంబునందు
మగ్ననగుదాఁక నామేను మఱచుదాఁక
వరమనోహరపంచమ స్వరమునెత్తి
మధురముగ మార్దవంబుగా మంజులముగ
మానసానందకరముగా మంగళముగఁ
పాడవేమమ్మ కోకిలా పాడవేమె?

కల్యాణగీతిలోఁ గలకంఠి చొక్కఁ
ప్రణయగానంబులో భ్రమరిక చిక్క
నానందవార్ధినే నవశనై యుంటి
గరుణింపవే యింకఁ గల్యాణమూర్తి!

౫

నీమనోహరమూర్తి నిశ్చలభక్తి
ధ్యానంబు సేయుచుఁ దన్మయత్వమున
నేకాగ్రదృష్టితో నేనున్న వేళ
నీవె లోకంబుగా నేనున్న వేళ
నీవిలాసంబులు, నీయొయ్యారములు
నీనర్తనంబుల నేర్పులు చూపి
విశ్రాంతిలో ముంచి వేయుట నీకు
ముచ్చట యయ్యెనే మోహనాకార !

౬

అన్యం బెఱుంగని యసహాయ నాట
మనసు నిల్పఁగలేని మానిని నాటఁ
దాఁపఁగలేని ప్రేయసి నాట

నెదుట నున్నట్టి ప్రాణేశ్వరు నిన్నుఁ
గాఁగిలింతమటన్న కౌతూహలమునఁ
దరిఁజేరవచ్చుటే తప్పుగాఁదలచి
దీనురాలిని నన్ను దిగనాడి చనుట
ప్రియముగాఁ దోఁచెనే ప్రేమస్వరూప! —

౭

నిన్నాత్మ భావించి నిరుపమరక్తి
నీమీఁదిగానంబు నేఁజేయువేళ
నాగళస్వనము వీణాసుస్వరంబు
లీలమై నొకరీతి లీనమైనపుడు
సుస్వరంబులలోని శుద్ధభావంబు
గలసి రాగంబులోఁ గళదేఱినపుడు
నాలోని నిర్మలానందైరకనము

నీ ప్రేమరసములో నిండిన యపుడు
నిలువెల్లఁ బులకింప నెమ్మేను మఱచి
నిదురలో హాయిగా నేనున్న యపుడు
ఎఱుఁగకుండఁగ వచ్చి యేమేమొ చేసి
ప్రణయసమాధికి భంగంబుఁ గూర్చి
కలకల నవ్వుచుఁ గనుబ్రాఁమి చనుట
యాటగాఁ దోచెనేఁ యాత్మేశ నీకు ; —

౮

సమదకోకిలకుహూ స్వరములలోన
భావంబు చిగురించు పాటలుపాడి
లలితమోహన శుకాలాపంబులందు
ప్రణయంబు దొలుకాడు పలుకులు పలికి
చందనానిల కలస్వనములలోన

మానసంబు గరంచు మంతనం బాడి
ననవాటి యెలదేఁటి నాదంబులోనఁ
ప్రణయమంత్రంబును బాఠంబు చెప్పి
పాచదాసిని నాకుఁ బ్రత్యక్షమగుట
లోఁకువై తోఁచెనే లోకేశ నీకు ! —

*

అందందుఁ జెలువొందు సద్దాలలోన
బంగారు రతనాల పదకాలలోనఁ
ప్రభవించు నానంద బాష్పాలలోనఁ
బై చూపులోన లోపలిచూపులోన
సర్వతోముఖుడవై సాక్షాత్కరించి
యంటఁగా ముట్టఁగా నందఁగా రాక
యాసలఁ గొలుపుచు నలయింప నీకు
వేడుక యయ్యెనే విశ్వస్వరూప ! —

౧౦

అలసి వచ్చితివేమొ యని జాలినొంది
చలువపన్నీటిచేఁ జరణముల్ గడిగి
యలరుదువ్వలువచే నడుగుల నొత్తి
యరవిరిగద్దెపై నాసీనుఁ జేసి
ఫలరసంబులతోడఁ బానీయ మొసఁగి
చక్కని నెమ్మేనఁ జందనం బలఁది
తనివారఁ గర్పూర తాంబూల మిచ్చి
శ్రమవాయఁజేయఁగా సరసను జేరి
విరజాజి సురటీల విసరుచు నుండ
నామేను మఱపించి నాకన్నుఁ గప్పి
యింద్రజాలము చేసి యేగుట నీకు
న్యాయమై తోఁచెనే నాజీవితేశ ! —

౧౧

విరిదండ మెడలోన వేయుటే కాని
కన్నార నీమూర్తిఁ గాంచనే లేదు
ప్రణమిల్లి యడుగులఁ బడుటయే కాని
చేతులారఁగ సేవ చేయనేలేదు
నినుఁగాంచి ముగ్ధనై నిల్చుటే కాని
ప్రేమదీరఁగఁ బల్కరింపనే లేదు
ఏమేమొ మనసులో నెంచుటే కాని
తిన్నఁగా నాకోర్కి తెలుపనే లేదు
బోధంబులోసుప్తి పొడసూపఁబోలు
కనులలోఁ జూపులోఁ గావిరుల్ గ్రమ్మె:
శుభాభ్రపదములో సుడిపుట్టఁబోలు
భక్తిలోఁ బూజలో భ్రాంతులు పొడమె:

నాదంబులోఁ గంపనము పుట్టఁబోలు
తలఁపులోఁ బలుకులోఁ దడఁబాటు గదిరె;
వెలుఁగులోఁ జీకటి విరిసెఁ గాఁబోలు
మనసులోఁ దెలివిలో మరపులు దోఁచె;
ఆనంద మందుచే యపచార మనుచు
నవశనై యుండుచే యపరాధ మనుచు
మదినెంచి యీరీతి మాయలు సేయ
భావ్యమై తోఁచెనే ప్రాణేశ నీకు ;—

౧౬

భావంబుచే నైనఁ బలుకుల నైనఁ
గాయంబుచే నైనఁ గార్యాల నైన
నెఱిఁగియో యెఱుగకో యేఁ జేసినట్టి
తప్పు లుండిన మదిఁ దలఁపఁగా బోక

మన్నించి మనసుంచి మఱియొక్కసారి
కన్నులఁ బడుమయ్య కరుణాంతరంగ!
నినువీడి క్షణమైన నిలువంగఁజాల
దరిసెనం బీవయ్య తత్త్వస్వరూప! —

౧౩

ఏదినీకిష్టమో యెఱుఁగను గాన
నెపు డేది వలయునో యెఱుఁగను గానఁ
బ్రణయమందిరములోఁ బడమటియింట
శాంతశృంగార పూజావేది చెంత
నెలవంకదొన్నెలో నిర్మలామృతము
తెలిదమ్మిగిన్నెలోఁ దేనెపానకము
చిగురువళ్ళెరములో క్షీరోచనంబు
అఱుదోయింటఁ దీయని దోరపండ్లు

సమకూర్చి యుంచితిఁ జాల సేపాయె
హృదయేశ! యిటులైన నెటు లోర్చుదాన —

౧౪

రజనీముఖంబున రాగంబు మెఱసెఁ
గలువ పుట్టింటిలో గలకల విరిసె
దివ్యసౌధంబులో దీపాలు వెలిఁగె
గర్భాలయంబులో గంటలు మ్రోఁగెఁ
ప్రకృతీమణి పట్టె బంగారుగొడుగు
విశ్వసుందరి వీచె విరిచామరంబు
భవదఖండానంద భవనాంగణమునఁ
బడిగాపు పడియుండెఁ బ్రకృతిగణంబు
ఆఁకలైన నెఱుంగ వైతి వేమయ్యా!
ఆరగింపఁగవేళ యయ్యె రావయ్యా!

౧౫

శాంతారూపానంత జలరాశివీవు
నవనవై కానంద నౌకను నేను
సంశుద్ధమానస సరసిని నేను
ఆనందమయ రాజహంసవు నీవు
సత్కళాసంపూర్ణ చంద్రుండ వీవు
సదమలచిద్రూప చంద్రిక నేను
లావణ్యమయ కల్పలతికను నేను
రాగరంజిత భృంగరాజంబ వీవు
సకలజీవామోద జలదంబ వీవు
నిర్మలసౌదామని రేఖ నేను
వరనందనోద్యాన వనలక్ష్మి నేను
తరుణశృంగార మాధవుండవు నీవు

దివ్యమూర్తివి నీవు దీప్తిని నేను
సర్వమంగళ నేను శంభుండ వీవు
నీకుఁ దక్కితి, నాకు నీవు దక్కితివి
ఏల దాఁగెద వింక హృదయాధినాథ!

౧౬

ఆనందనవనంద నారామసీమఁ
ప్రణయతరంగిణుల్ ప్రవహించు చోటఁ
ప్రణయలతావళుల్ ప్రాఁకెడు చోటఁ
ప్రణయ పల్లవము లుద్భవమందు చోటఁ
ప్రణయకోరకములు ప్రభవించు చోటఁ
ప్రణయపుష్పంబులు ప్రసవించు చోటఁ
ప్రణయసౌరభములు ప్రసరించు చోటఁ
ప్రణయఫలంబులు ఫలియించు చోటఁ

ప్రణయమే లోకమై పరఁగిన చోటఁ
ప్రణయశకుంత దంపతులమై మనము
ప్రణయలీలామృత రసతరంగములఁ
ప్రణయడోలా పరంపరల మధ్యమునఁ
ప్రణయానఁ దూఁగుచుఁ బ్రణయగీతములఁ
ప్రణయంబు పల్లవింపఁగఁ బాడుకొనుచుఁ
ప్రణయరూపానంద భాగ్యంబుఁ గాంచి
ప్రణయశాసనమునఁ బ్రణయరాజ్యంబు
పాలింత మిఁక రమ్ము. ప్రణయాధినాథ ! —

తూరుపుఁగోనలో దుందుభిస్వరము
వీణాస్వనంబులో వినరాకయుండె,
నందనవనములో నాగస్వరంబు
మూఁదకే కోకిలా యొక్కాంతసేవ.

ఎలమావి గొమ్మల యిమ్ములనుండి
సరసంపు నీడల జాడల నుండి
తలిరాకుఁ దీవల తావుల నుండి
కెందమ్మి కొలఁకుల కెలఁకుల నుండి
పన్నీటి సెలయేళ్ళ పజ్జల నుండి
వలపుగాలిబయళ్ళ వైపుల నుండి
ప్రమదంబు నిండారఁ బంతంబు మీఱఁ
బదిలంబుగా నొక్క పరుగునఁ బోయి
వెన్నెలబయ లెల్ల వీక్షించి యైన
దిక్కు దిక్కుల కేఁగి తిలకించి యైనఁ
జుక్కలగుంపులో శోధించి యైనఁ
గగనభాగం బెల్ల గాలించి యైనఁ

గల్యాణమయుఁ డున్న కందువలరసి
పాటిపోవకయుండఁ బట్టి తేవలయుఁ
బ్రణయవనంబు లోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ! —

౧౭

శృంగారనదిలోని చిగురాకుదోనె
యేరాగజలధిలో నీఁదుచున్నదియో
తలిరుజొంపంబు లందలి గానలహరి
యే దివ్యసీమల కేగుచున్నదియో
పరువంపుఁబూవు లోపలి కమ్మతావి
యే వాయుపథమునం దెగయుచున్నదియో
తారాపథంబునందలి తటిల్లతిక
యే మహాతేజమం దెనయుచున్నదియో

గాలిలో జాడలు గనిపట్టఁగలుగు
దివ్యమూర్తికి నీకుఁ దెలియదఁటమ్మ!
ప్రణయవనంబు లోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ :—

౧౯

మధురామృతంబులో మార్ద్వీకరసము
చేరి స్వాదురసంబు చిమ్మెడిచోటఁ
గల్యాణరవములోఁ గలకంఠరవము
గలసి రాగము చూపఁ గలయట్టిచోట
గోమలానిలములోఁ గుసుమసౌరభము
విరఁబూరి వలపుల వెదజల్లుచోట
రమ్యచంద్రికలలో రతనాలకాంతి
మిళితమై మెఱపులు మెఱసెడిచోట

మకరందమును జూచి మత్తిల్లఁబోక
విమలగానముఁ జూచి వెఱఁగందఁబోక
పరిమళంబులఁ జూచి భ్రమయంగఁబోక
తళుకు బెళ్కులఁజూచి తడఁబడఁబోక
నామాట మన్నించి నాయున్కి నెంచి.
నామీఁద మనసుంచి ననుఁ గరుణించి
ప్రణయవనంబు లోపలి పుష్పరథము
తుమ్మెదా. వేవేగ తోలి తేవమ్మ। —

౧౦

పద్మాలయంబులోఁ బ్రభుఁడుండఁబోలుఁ
బరికించి రాయంచ పరువెత్తుచుండె
సహకారవనములో సఖుఁడుండఁబోలు
భావించి కీరంబు పలుకాడుచుండె

౨౮

నలరుఁగొమ్మ౯ మనోహరుఁ డుండఁబోలుఁ
బేరెత్తి కలకంఠి పిలుచుచు నుండె
విరిదీవపొదరింట విభుఁ డుండఁబోలుఁ
బొల్చి మయూరంబు పురి విప్పుచుండెఁ
బ్రక్కదారులఁబోయి ప్రాణనాయకునిఁ
జాటిపోవకయుండఁ బట్టి తేవలయుఁ
బ్రణయవనంబు లోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ! —

౨౯

ప్రాంగణంబులోఁ బసిడిఁదువ్వలువ
చెలువుగాఁ బఱచిన చిన్నెలు దోఁచె
మున్నీటితరఁగలో ముత్యాలగొడుగు
సవరించి పట్టిన చాయలు దోఁచె

రాజమార్గంబులో రతనాలరథము
చల్లఁగా జరిగిన జాడలు దోఁచె
శాంతవనంబులో సంతానతరులు
కుసుమాలఁ గురిసిన గుఱుతులు దోఁచె
మునుమున్న తూరుపు మొగసాల నుండి
విశ్వసుందరుఁ డిట్లు వెడలెఁ గాఁబోలు!
అడుగుజాడలఁబట్టి యంతరాళమున
వెన్నాడినానాథు వెదకి తేవలయు
ప్రణయవనంబు లోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ! —

౭౭

గంభీరసాగర గర్భంబునందు
దివ్యదీపిక లెన్నొ దీపించుచుండ

నంతంబులేని నీలాకాశమందు
శుభ్రదీపము లెన్నొ శోభిల్లుచుండ
నతివిశాలంబైన యంతరాళమున
మెఱుఁగుదీవియ లెన్నొ మెఱయుచు నుండ
గొలఁదివెట్టఁగరాని కువలయంబందుఁ
బ్రణయదీపిక లెన్నొ భాసిల్లు చుండ
నామేను మఱపించి నాకన్నుఁ గప్పి
ఇంద్రజాలము చేసి యేగిన విభుఁడు
నాకంటఁ బడకుండ ననుఁ జూడకుండఁ
గొంటెయై యెందు డాఁగునో చూతుఁగాక!
దీపమాలికలలో దివ్య తేజంబు
చక్రాలరేకులఁ జాయలువెట్టఁ
బ్రణయవనంబు లోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ! ....

౧౩

అమయంబు లడంచు నమృతౌషధంబు
తూర్పుఁగొండలలోన దొరకునో యేమొ ?
తాపంబు దూలించు తలిరాకు సురటి
దక్షిణోద్యానాల దక్కునో యేమొ ?
పాపంబు లెడలించు భవ్యనదంబు
పడమటిసీమఁ జూ పట్టునో యేమొ ?
చిత్తశాంతి నొసంగు సిద్ధాలయంబు
ఉత్తరభూములం దొదవునో యేమొ ?
త్రోవఁజూపించు విద్యుద్దీపకళిక
తొలిమబ్బు తెరలలోఁ దోఁచునో యేమొ ?
వెనుఁ జూడకుండఁగా వేవేగ పోయి
విశ్వ మంతటఁ జూచి వెదకంగవలయుఁ

ప్రణయవనంబు లోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ? —

౨౪

ఆకసంబున నైన వనిపై నైన
జలదపంక్తుల నైన జలరాశి నైన
ఘోరాటవుల నైనఁ గొండల నైన
నెదురుగాడ్పుల నైన నెండల నైన
త్రోవఁ దప్పకయుండఁ దూలిపోకుండ
నరదంబు ద్రిప్పు నీ యలవాటు మెఱయఁ
ప్రణయవనంబు లోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ! —

౨౫

శోభనాంగుని నాకుఁ జూపెదవేని
విరిదమ్మి మేడ నీ విడిది గావింతు
గుణనిధానుని నన్నుఁ గూర్చెదవేని

పొగడపూఁదోఁట నీ పొలము గావింతుఁ
జెలువునంఘ్రుల నన్ను: జేర్చెదవేని
సురపొన్నవనము నీ సొమ్ము గావింతు
నిఖిలేశ్వరునిచెంత నిలిపెదవేని
కల్పవల్లిక నీకుఁ గాన్కగావింతుఁ
బరమసుందరుఁగూర్చి పాడిననోటఁ
బలికెద నీమాట ప్రణయాలమూట
నామాట మన్నించి నాయున్కినెంచి
నామీఁద మనసుంచి ననుఁగరుణించి
బ్రణయవనంబు లోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేలి వమ్మ!

౨౭

రమ్యసౌధంబులో రతనాలదివ్వె
విశ్వమంతయునిండి వెలుఁగొందుచుండెఁ
జెలువంపునగరిలో శృంగారవీణ
ముజ్జగంబుల నిండి మ్రోఁగుచునుండె
నీలాలపేటిలో నెత్తావిబరిణె
వనజజాండము నిండి వలపించుచుండె
బంగారుకోనలోఁ బన్నీటిచెలమ
భువనమంతట నిండి పొంగారుచుండె
మనసులోపలనుండు మటుమాయలాఁడు
చిత్తంబు దివిచిన చిన్నారిదొంగ
మంత్రాలసంచిలో మాయలమందు
హమ్మని నామీఁద నూఁదెనోయేమొ ?

సానందమూర్తియై సాక్షాత్కరించి
నామ్రోలనుండియే నవ్వుచు నేఁగెఁ
పాఱిపోవకయుండఁ బ్రాణేశునపుడె
పరవశత్వంబుచేఁ బట్టలేనైతి
ఏమూలదాఁగెనో యిపుడైనఁగాని
దూరమేగకయుండఁ దోడితేవలయుఁ
బ్రణయవనంబులోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలితేవమ్మ!

౨.

కల్యాణవిభుసేవఁ గావించు వేళ
నేమిచేయఁగఁబోయి యేమిచేసితినా ?
ప్రాణనాయకునితో భాషించువేళ
నేమిచెప్పఁగబోయి యేమిచెప్పితినా ?—

విశ్వమోహనమూర్తి వినుతించువేళ
నేమి పాడఁగఁబోయి యేమి పాడితినొ ?
ప్రణయస్వరూపుని బ్రార్థించువేళ
నేమి వేఁడఁగబోయి యేమి వేఁడితినొ ?
కట్టినపూదండ కట్టినట్లుండఁ
బట్టినహారతి పట్టినట్లుండఁ
బెట్టినపళ్యంబు పెట్టినట్లుండఁ
జుట్టిన మడుపులు చుట్టినట్లుండ
వెడలిపోయినయట్టి విజ్ఞానమూర్తి
మది నేమి యెంచెనో మరలి రాడాయె;
ఆవేళ మొదలుగా నను నిమిషంబు
నేరీతి నుంటినో యెరుఁగ వటమ్మ !
అవశనై చేసిన యపచారమునకు
గుణనిధానుం డిట్లు కోపింప నగునె ?

నాయవస్థల నెల్ల నామారుగాఁగ
జీవితేశ్వరునితోఁ జెప్పదుగాని
ప్రణయవనంబులోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ!—

౨౮

సాక్షాత్కరించిన స్వామినిగాంచి
నిలువెల్లఁ బులకింప నిలుచుటకంటెఁ
గల్యాణనిలయమా కాంతునిమూర్తి
నిలువుటద్దంబులో నిలుపుటకంటె
నదిరిపాటునఁ దోఁచు నాత్మేశుఁ జూచి
వెఱ్ఱినై వెనుకంజ వేయుటకంటె
భూరి వైభవుఁడైన భువనైకవిభునిఁ
జిన్ని తామరగద్దెఁ జేర్చుటకంటెఁ

ప్రేమగీతాలలోఁ బ్రియుని పేరెత్తి
గద్గదస్వరమును గాంచుటకంటె
విశ్వోదరుండైన విజ్ఞానమయునిఁ
దేలగన్నులలోనఁ దేల్చుటకంటె
దాసి చేసినయట్టి తప్పేమి గలదో?
ఆనతిమ్మని స్వామి నడుగుదుగాని
ప్రణయవనంబులోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ! —

కన్నారనాథునిఁ గాంచకయున్న
క్షణమైనఁ గడపంగ జాలని నేను
శ్రితజనావనుకొల్వ సేవింపకున్న
నిమిషమైనను నిల్వ నేరని నేను

దయితానురూపనై తనరకయున్న
గడెయైనఁ జరియింపఁ గాలేని నేను
ఆత్మేశుతో నైక్య మందకయున్న
నొక్కింత సేపైన నోపని నేను
కొంగుబంగారమై కోరిక లొసఁగు
జీవితేశునిఁ బాసి జీవింపఁగలనె?
పన్నీటి కొలనిలో బడబాగ్ని పొడమి
పూవులలోనుండి పొగఁ జిమ్ముచుండె
గిరికందరంపు లోఁగిట నగ్గిపుట్టి
చిగురుటాకులనుండి చిఱుమంట లెగసె
వరుణాలయంబులో వడగాలి రేఁగి
యంతరాళంబులో నలజడి దోఁచె
సిద్ధమందిరములోఁ జీకటుల్ గ్రమ్మి
మాణిక్యమయమూర్తి మాయమైపోయె

నిలువఁ గాళ్ళాడక నేఁదూలుచుండఁ
జోద్యంబుగానిట్లు చూతువేమమ్మ?
ప్రణయవనంబులోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలితేవమ్మ!—

౩౦

శృంగారసరసిలో శ్రీమండపమునఁ
గుసుమపీఠంబుపైఁ గొలువుండెనేమొ
కలువపూవులదండ గళమున వైచి
ప్రణయస్వరూపుని బట్టుదుగాని
ప్రణయవనంబులోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలితేవమ్మ!—

౩౧

అనురాగజలధిలో నమృతవీచికల

విరిదమ్మిదోనెపై విహరించునేమొ
కమలదండంబును గరములఁ బూని
మధురమోహనమూర్తి మరలింతుగాని
ప్రణయవనంబులోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలితేవమ్మ!—

౩౨

శాంతవనంబులో స్వర్ణసౌధమునఁ
బరువంపువిరిశయ్యఁ బవళించెనేమొ
చెంగల్వపూదివ్వె చేతనుబూని
యానందమయమూర్తి నరయుదుగాని
ప్రణయవనంబులోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ!—

౩౩

చిద్రూపనగరిలో శృంగాటకమున
నిండువెన్నెలబైట నిదురించెనేమొ?
సుశ్లోకమయమైన శ్రుతి మేళగించి
లీలావిహారుని లేపుదుగాని
ప్రణయవనంబులోపలి పుష్పరథము
తుమ్మెదా! వేవేగ తోలి తేవమ్మ !—

నెఱచూఁపుజూడ వన్నెలు గుల్కునమ్మ
నెఱనవ్వు నవ్వ వెన్నెల చిల్కునమ్మ
నెఱపల్కుఁబల్కఁ దేనియ లొల్కునమ్మ
ఆత్మేశునకు నిదే యానవాలమ్మ।

౩౯

నాలోనిదీపమ్ము నామేనిసొమ్ము
నాజాళువాకొండ నాపూలదండ
నాతోడనాడుచు నను మోసగించి
నందనవనములో నన్నొంటి డించి
తన్నెవ్వ రెఱుఁగని దారిని బోయి
మేలైన నీలాల మేడపై నెక్కి
విరతి యెఱుంగని వీథు లన్నియును
వీక్షించుచుండఁగా వేవేగ వచ్చి
చూచుచుఁ జక్కని చుక్కగుబ్బెతలు
నీరాజనంబు లందించినా రంట!
విరిఁబోణి యీమాట విన్నావఁటమ్మ
కనకాంగి నానాథుఁ గన్నావఁటమ్మ!—

౩౫

విడిచియు విడువని విరులెల్లఁ గోసి
తమ్మితూడుల నూలుదారానఁ గట్టి
మరపించి పోయిన మటుమాయలాడిఁ
బట్టి కట్టెదనని పరుగెత్తుచుండ
నెఱఁగియు నెఱుఁగని యారాలవెనుకఁ
దెలిసియుఁ దెలియని తెన్నునఁబెట్టి
యలయించి నను డించి యానందమూర్తి
యలవోక వనవీథి నరుగుచు నుండ
నాడుచు వేఁడుచు నలరుఁగన్నియలు
తేనెపానకము లందించినారంట!
విరిఁబోఁడి యీమాట విన్నావఁటమ్మ!
తవకాంగి నానాథుఁ గన్నావఁటమ్మ! —

౩౭

సంసారమును ద్రోసి సతి నన్నుఁ బాసి
వెఱ్ఱియై తిరుగుచు వీథులలోన
నగపడ్డవారల్ల కడిగినదెల్లఁ
దనకు లేదనకుండ దానంబు చేసి
యభిమానహీనుఁడై యడవులఁబట్టి
యాఁకలిదప్పియు నను మాటలేక
మతిలేనివారితో మాటలు గలపి
పత్రపుట్టికలలోపల నింపియున్న
పూర్వాసవంబును బుడివెళ్ళకొలఁది
సోలుచుసోలుచు జుఱ్ఱినాఁడంట
విరిఁబోణి యీమాట విన్నావటమ్మ!
కనకాంగి నానాథుఁ గన్నావటమ్మ! —

౩౩.

ఘనమణీమయదివ్య కనకకందుకముఁ
బ్రబలానలంబులోపలఁ బాఱవైచి
విమలామృతముతోడి వెండిపళ్ళెరము
కిమ్మనకుండఁగా గిరవాటు వైచి
మురిపెంపుఁ దులకించు ముత్యాలపేరు
వినువీథి కెగయంగ విరఁజిమ్మివైచి
మణిదర్పణంబుపై మసిఁబూసి తుడిచి
మఱి మఱిఁ దనుఁగాంచి మసిఁబూసికొనుచుఁ
బంతగించిన యట్టి పసిబాలు లీల
నొకమూల దాఁగి కూర్చున్నవాఁడంట!
విరిఁబోణి యీమాట విన్నావఁటమ్మ!
కనకాంగి నానాథుఁ గన్నావటమ్మ!

౩౦

ఎల్లసుస్వరముల నేకంబు చేసి
యెల్లశబ్దంబుల నేకంబు చేసి
యెల్లయర్థంబుల నేకంబు చేసి
యెల్లభావంబుల నేకంబు చేసి
యొడ లెఱుంగకయుండ నుచ్చస్వరమున
గ్రుక్కద్రిప్పక పాడుకొనుచున్న వేళ
నాకలోకాళి యానందంబు మీఱ
జీవలోకేశ్వరు శ్రీపాదములను
పుష్పాంజలులతోఁ బూజలు చేసి
ప్రేమఫలంబు లర్పించినారంట।
విరిఁబోణి యీమాట విన్నావటమ్మ।
కనకాంగి నానాథు గన్నావటమ్మ।—

౩౯

భీకరజంతు గంభీరనాదముల
గిరికొన్న యుద్దండ గిరిగహ్వరమునఁ
జలువరాతిన్నెపై సకలంబు మఱచి
నెలబాలునిం బోలి నిదురించుచుండ
వెదకుచు నరుదెంచి విపినసుందరులు
దివినుండి భువిదాఁక దెసలెల్ల నిండఁ
ద్రిస్వరంబులఁగూర్చి త్రిస్థాయిఁబేర్చి
గురుగీతములమేలు కొలుపులుపాడి
నిదురఁదూలించి సందిటఁజేర్చిపట్టి
ముద్దులాడుచు మూర్ఛ మునిఁగినారంట!
విరిఁబోణి యీమాట విన్నావటమ్మ!
కనకాంగి నానాథుఁ గన్నావఁటమ్మ!—

౪౦

జలధివీచికలలో జలకంబులాడి
కొండనెత్తములలోఁ గోలాట మాడి
పుణ్యకాననములోఁ బూబంతులాడి
తుహినాంబరంబులో దోబూచులాడి
యెచ్చోట నిలువక యెల్లెడఁ దిరిగి
తనకుఁదోచినరీతిఁ దాఁగుచు నుండ
విసువక యెవ్వరో వెనువెంట నంటి
యదిరిపాటున నున్న యాతనిఁబట్టి
యడుగు దాటిన దోస మని యొట్టువెట్టి
బాహుపంజరములో బంధించిరంట!
విరిఁబోణి యీమాట విన్నావఁటమ్మ
కనకాంగి నానాథుఁ గన్నావఁటమ్మ !—

౨౭

చూడని వాడని శుభముహూర్తమునఁ
గట్టని పెట్టని కాలరంగమున
బొందని చెందని బొమ్మలఁ బెట్టి
వన్నెల చిన్నెల వాలకాలిచ్చి
యల్లరి చిల్లరి యాటలలోన
మఱుఁగని తఱుగని మాట లాడించి
చల్లని వెచ్చని పరిదివ్వె లున్న
తెల్లని నల్లని తెరచాఁటు జేసి
యెవ్వరు వ్రాయని యితిహాసములను
గపట నాటకములఁ గట్టినాఁడంట!
విరిఁబోణి యీమాట విన్నావఁటమ్మ!
కనకాంగి నానాథుఁ గన్నావఁటమ్మ!—

౪౨

కన్నుఁ గప్పిననాఁటి కడసారిచూపు
తొలుసారిపువ్వగాఁ దోఁచె నెవ్వరికొ!
చేయిదప్పిననాఁటి చిఱునవ్వుమొలక
తొలుకారుమెఱపుగాఁ దోఁచె నెవ్వరికొ!
శ్రీహీన మైన నాశిశిర వాసరము
ధన్యురాలికి వసంతం బయ్యె నమ్మ
అంధకారావృతం బైన నారాత్రి
భాగ్యరాశికిఁ బట్టపగలయ్యె నమ్మ
ఇన్నాళ్ళ పరిచయం బింతగాఁ జేసి
లోకేశుఁ డెవరికో లోఁగినాడమ్మ!
విరిఁబోణి యీమాట విన్నావఁటమ్మ!
కనకాంగి నానాథుఁ గన్నావఁటమ్మ! —

పూలరథం బెక్కి పోయెడువేళ(
ప్రణయగీతముల నే(బాడెడువేళ,
విభు వేణునాదంబు వినిపించువేళ,
చిత్తమా! చిత్తమా చెదర(బోకమ్మ!

౪౩

ప్రణయసౌధంబులోఁ బతి యుండువేళ,
ప్రేమతో మనసిచ్చి పిలిచెడివేళ,
ఆనందమూర్తియై యాడెడివేళ,
చిత్తమా! చిత్తమా! చెదరఁబోకమ్మ!
ప్రేమాలయంబులోఁ బ్రియుఁ డాడువేళ
ప్రేమడోలికలలోఁ బ్రియు డూఁగువేళ,
ప్రేమామృతాబ్ధిలోఁ బ్రియుఁ డీఁదువేళ,
చిత్తమా! చిత్తమా! చెదరఁబోకమ్మ!
కల్యాణదుర్గంబుఁ గైకొనువేళ
ఆనందసామ్రాజ్య మందెడివేళ
విజయాభ్యుదయభేరి వేయించువేళ,
చిత్తమా! చిత్తమా! చెదరఁబోకమ్మ!

౪౪

సమయసూచకముగా సకినాలకుంచె
పయనంపువీధిలోఁ బైనుండి తిరిగె,
ఫలసూచకంబుగాఁ బలుకులబరిణె
యెలమావిగుంపులో నెదు రేగు దెంచె
నియతిసూచకముగా నీలాలమురళి
తలిరాకుఁదోఁటలో దనయంత మ్రోఁగె
క్షేమసూచకముగాఁ జేమంతిబంతి
తోరణాంతరమునఁ ద్రుళ్ళింత లిడియె,
సంతోష మొనఁగూర్చు శకునంబులయ్యె
సౌభాగ్యము ఫలించు సమయ మేతెంచె
నున్నతాసనముపై నుండి నావిభుఁడు
పేరెత్తి చేయెత్తి పిలుచుచున్నాఁడు
ప్రేమలో మనసిచ్చి పిలుచుచున్నాఁడు
సెలవిచ్చి పంపరే చెలులార నన్ను—

౪౨

చిగురుజెండాఁ బట్టి చెలి కలకంఠి
చెలువంబు దీపింప శిఖరాన నిలిచెఁ
దామర గొడుగెత్తి తరుణి మరాళి
వేవేగ తేరెక్కి వెను వెన్క నిలిచె
ఫలగుచ్ఛముఁ బూని పడఁతి రాచిల్క
పలుకుఁ దోడై వచ్చి పజ్జఁగూర్చుండె
స్వామి నర్చించు పూజాద్రవ్యసమితి
నందందుఁ జేర్చినే నాయత్త నైతి
జగమెల్ల నవసుధాసారంబుగాఁగ
భువన మంతయు గంధపూరంబుగాఁగ
మెఱపుఁదీఁగల కనుల్ మిఱుమిట్లు గొలుపఁ
దోలవే తుమ్మెదా! తోల రథము!—

౪౭

ప్రణయపురంబులోఁ బ్రాసాదవీధి
వేణుగానరవంబు వినవచ్చుచుండెఁ
గల్యాణనగరిలోఁ గమలాలయమున
వీణాస్వనంబులు వినవచ్చుచుండె
నుదయరాగంబులో నుత్తుంగ శిఖరి
విశ్వగీతరవంబు వినవచ్చుచుండెఁ
బరమధామంబులోఁ బ్రాంగణసీమ
వేదసాధురవంబు వినవచ్చుచుండె
నిఖిలేశు నర్చించు నిమిషమేతెంచెఁ
బదిలంబు! పదిలంబు! పాణిద్వయంబ!
సర్వసాక్షిని జూచు సమయ మేతెంచె
నెమ్మది! నెమ్మది! నేత్రద్వయంబ!
ఆదిదేవు గ్రహించు నవసరంబయ్యె
నవధాన మవధాన మంతరంగంబ!
వేదాంతమయుఁ జేరు వేళ యేతెంచె
భద్రంబు! భద్రంబు! ప్రాణరత్నంబ! —

౪౩

ప్రభునిమూలముననే పలుకాడ నేర్చి
జగదీశ్వరునిఁ బల్కఁ జాలదే రసన,
స్వామిమూలముననే చరియింప నేర్చి
హృదయేశ్వరునిఁ జేర నెఱుఁగదే తనువు
పరునిమూలముననే భావింప నేర్చి
సర్వేశుఁ భావింపఁ జాలదే మనసు,
విభునిమూలముననే వీక్షింప నేర్చి
సానందు నీక్షింపఁ జాలవే కనులు,
అభవుమూలముననే యాలింప నేర్చి
సఖు గాన మాలింపఁ జాలవే చెవులు;
మాయలోపల నెంత మమత యున్నదియొ!
మమతలోపల నెంత మహిమ యున్నదియొ
తారాపథంబులోఁ దళ తళ మెఱసి

విశ్వమోహనమైన విభ్రాంతి దోఁచె;
ఇరువురి నయనంబు లేక మై నపుడు
నింగిపై వ్రేలెనే నీలాలపేరు?
ఇద్దఱి వదనంబు లెదురైన యపుడు
విశ్వంబుఁ బ్రాఁకెనే వెన్నెలతీఁగ?
ఒండొరువుల పల్కు లొక్కటై నపుడు
దిక్కుల నిండెనే దివ్యగానములు?
ఉభయుల హృదయంబు లొరసిన యపుడు
పరవశ మయ్యెనే ప్రకృతి యంతయును?
పరమాత్మతత్త్వంబు ప్రకృతితత్త్వంబు
నిమిషంబులోఁ దెల్ప నిపుణవుగాన
నున్న దున్నట్టుగా నొకమాట లోనె
చెప్పవే చెప్పవే చిన్నారిచిలుక!—

౪ర

పుష్పనికుంజ ప్రభూతహాసంబు
సౌరభాపూర్ణ ప్రసన్నహాసంబు
మందాకినీ మృదు మధురహాసంబు
రాకానిశాకర రమ్యహాసంబు
తారకాకోరక తరళహాసంబు
విద్యుల్లతాప్రభా విమలహాసంబు
మధురమోహనమూర్తి మందహాసమున
నద్భుతంబుగ లీన మైనట్టులుండ
మధురహాసంబులో మాధురీప్రకృతి
యానందముద్రితం బైనటె యుండె
మధురచంద్రికలలో మధురామృతంబు
మధురామృతంబులో మధురరసంబు
మధురరసంబులో మధురభావంబు

మధురభావంబులో మధురరూపంబు
మధురరూపంబులో మధురతేజంబు
మధురమోహనకళా మహితమై యుండ
మధురస్వరంబులో మధురగీతముల
మధురగానంబులో మది మేళగించి
కల్యాణమూర్తితోఁ గలసిపోవుదము
పాడవే కోకిలా పాడవే పదము!—

౪౯

ఏవ్రతంబులనైన నేగతినైన
నేతపంబులనైన నేవిధినైనఁ
ప్రాణనాథుఁడు కృపా పరతంత్రుఁడగుట
పుణ్యంబుగాదఁటే పువ్వుఁబోణులకుఁ
జగదీశ్వరుండైన స్వామి యీనాఁడు
ప్రేమతో సాక్షాత్కరించి యున్నాఁడు;

పలుకఁడేమాయె; నేఁ బలికినవేళఁ
గనులఁదాఁచినప్రేమ గనిపట్టలేదె?
చూడఁడేమాయె; నేఁ జూచినవేళఁ
బెదవి నిల్పిన నవ్వు వీక్షింపలేదె?
నవ్వఁడేమాయె; నే నవ్వినవేళ
భావమాఁపినలీలఁ బరికింపలేదె?
ప్రణయాతిథేయుని భావనామయుని
దర్శనంబు లభించె ధన్యతమించె
ననురాగరస కటాక్షవలోకములఁ
బొడఁగాంచి నెమ్మేను పులకించుచుండె;
మాణిక్యమయమూర్తి మనపజ్జనుండ
సంజకెంజాయలోఁ జరియింప నేల?
సిద్ధౌషధము మన చెంతనే యుండ
ఘోరాటవులలోనఁ గ్రుమ్మర నేల?

దివ్యాంజనము మన దృష్టిలో నుండ
దీపమాలికలలో ద్రిమ్మరనేల?
విజ్ఞానధన మాత్మవీథినే యుండ
మంత్రకోశములలో మసలంగ నేల?
భ్రాంతిలోఁబడి వెఱ్ఱిపడ నేటికమ్మ! —
చిత్తమా! నాతోడఁ జేరి రావమ్మ! —

౫౦

పసుపురాచినయట్టి భవ్యసూత్రమున
సౌభాగ్యమయరేఖ సంధింపఁబడియె
మెఱుఁగు వెట్టినయట్టి మించుటద్దమున
నమృతసుందరమూర్తి హత్తింపఁబడియెఁ
దిద్దితీర్చినయట్టి దివ్వెకంబమున
విజ్ఞానదీపంబు వెలిఁగింపఁబడియెఁ
గొదలు తీర్చినయట్టి కోటగుమ్మమున

జయకేతనంబు సంస్థాపింపఁబడియె
విజ్ఞానసీమలో విహరించుకంటె
నానందవీథిలో నాడుటకంటెఁ
బరమధామంబులోఁ బాడుటకంటె
నింకఁ గోరుటకు నీ కేమి కావలెనె!
మలయమారుతమ్మృదు మధురవీచికలఁ
నమృతవల్లిక నాట్య మాడుచు నుండె
మలయమారుతమ్మృదు మధురరాగమునఁ
బాడవే కోకిలా! పాడవే పదము! —

ఏకాంతసేవలో నీవేళదాఁకఁ
బద్మాసనంబున్న బడలికదీఱ,
శ్రీపుష్పయోగ సంసిద్ధిచేకూరఁ
దేఁటికిఁ బాడినదే పాటయయ్యె

౫౧

పౌలుపుదక్కిన పౌష పూర్ణిమారజని
వరశరచ్చంద్రికా వసనంబుఁదొడిగె,
నవశయై సొక్కిన యాషాఢసరసి
ప్రావృడ్ఘనాతపత్రచ్ఛాయ నిలిచె,
చెలఁ వేది యున్న శైశిరలతాతన్వి
లలితవసంత విలాసంబుఁ గాంచె,
నీలంపుఁ దెర దాఁపె నెలమానికంబు
కౌముదీప్రభలలోఁ గలువలు విరిసె,
జిగురుగోడలదాఁటెఁ జిన్నారితేఁటి
యలరువాకిళ్ళలో నమృతంబు గురిసె.
వేఁడికన్నీటిలో వెన్నెలవెలుఁగు
పొడసూపి నిలువెల్లఁ బులకింపఁజేసె,
నిట్టూర్పుఁబొగలలో నిభృతతేజంబు

పొడసూపి ప్రాణంబుఁ బులకింపఁజేసె,
నిత్యనిర్మలతేజ! నిన్ను ధ్యానించి
నిత్యమోహనమైన నీమూర్తిఁ జూచి
నిత్యనూతనమైన నీసేవఁజేసి
నిత్యసత్యానంద నిలయుండవైన
హృదయేశ! నినుఁగోరి యిన్నాళ్ళకైన
సఫలుండ నిలలోనఁ జరితార్థు నైతి,—

౫౨

ఆనాఁడు మందిరోద్యానాంతరమున
విరియఁబూచిన మాధవీనికుంజమున
నీకభిముఖముగా నేగూరుచుండి
నీదివ్యలీలా వినిర్మలగీతి
పలుమాఱు వీణలోఁ బలికించుచుండ
దయలేక నను వీడి తరలిపోయితివి,

హృదయేశ! నీ విచ్చ యింపనినాఁడు
బంగారువీణతోఁ బనియేమి నాకు? —

౫౩

కటికిచీకటిలోనఁ గన్నులు మూసి
తెన్నెఱుంకగయుండఁ దిరిగెడి వేళ
గంభీర జలధిలోఁ గన్నీరు నించి
మూలంబుఁ దెలియక మునిఁగెడి వేళ
దావానలమున సంతాపాగ్ని గెరల
విరతి యెఱుంగక వేఁగెడివేళ
ఝంఝూనిలమున నిశ్వాసంబు నించి
తొలిదిక్కుఁ గనలేక తూలెడి వేళ
విజనాలయంబులో విస్మృతుల్ గ్రమ్మ
నవశనై యేమియు నరయని వేళ
విఫల ప్రయత్నాటవీమధ్యసీమ

నాగఫణులఁజిక్కి యడలెడివేళ
సతతనిరాశాగ్ని శైలగర్భమున
నపరితృప్తిజ్వాల నల్లాడువేళఁ
కనులారఁ గాంచుచుఁ గాననియట్లు
వీనులారఁగ వించు వినరాని యట్లు
ఎల్లవాని నెఱింగి యెఱుఁగనియట్లు
నామొరాలించుచు నన్నుఁగాననట్లు
ఈదాసి నెడఁజేసి యిన్నాళ్ళదాకఁ
హృదయేశ! దయమాలి యెటులుంటివయ్యా! —

౫౪

ఈశైలవాహిని యింకిపోకుండ
నమృతార్ణవముఁజేరెఁ నంతియేచాలు,
ఈమల్లెవిరిదండ యెండిపోకుండ
నమృతమూర్తి వహించె నంతియేచాలుఁ

కాలమూజీత నిర్గతవారికణము
కమనీయనవమౌక్తికంబై నయట్లు
అవనిగర్భానుతప్తాంగారకణము
సదమలామూల్యవజ్రంబై నయట్లు
పంకనిర్మగ్నదుర్బలకీటకంబు
కల్యాణవిజయశంఖంబై నయట్లు
నాపుణ్యమునఁజేసి నాజీవితేశ!
నీదర్శనముఁ జేసి నేధన్యనైతి—

* *

ఈమొగ్గ విరియించి యున్నాళ్ళదాఁక
దండఁ గూర్చుటకింత తడయుటయేల?
ఈపండు పండించి యున్నాళ్ళదాఁక
నారగించుటకింత యాలస్యమేల?
ఈగీతిక రచించి యున్నాళ్ళదాఁక

సరిగఁ బాడుటకింత జాలంబదేల?
ఈశారికను బెంచి యిన్నాళ్ళదాఁక
మాట నేర్పుట కింత మసలుట యేల?
ఏమైన నెటులైన నిప్పటికైన
నిఖిలేశ! నీకృపాన్విత కటాక్షమునఁ
గరుణామృతముమీఁది కమ్మనిమిసిమి
కరుణామధువులోని కలకండపలుకు
కరుణారసములోని కల్యాణవీచి
కరుణావనములోని ఘనకల్పశాఖి
కన్నులు చల్లఁగాఁ గనుఁగొనఁగంటి
హృదయేశ! నాభాగ్యమే భాగ్యమయ్యా—

౩౬

మెఱుఁగుల సరిగంచు మేఘాంబరంబు
నెవరు నేయించి నీ కిచ్చినారయ్యా!

కుసుమపీఠముఁ దావి కుబుసంబుతోడ
నెవరు చేయించి నీ కిచ్చినారయ్యా!
నవమణీమయదివ్య నక్షత్రమాల
నెవరు కూర్పించి నీ కిచ్చినారయ్యా?
నిరవధిక మనోజ్ఞ నీలసౌధంబు
నెవరు కట్టించి నీ కిచ్చినారయ్యా?
అవివేకమునఁ జేసి యడుగుటే కాని
యాత్మసంతృప్తికై యనుటయే కాని
పరమాణువులకంటెఁ బరమాణువైన
యతిలోకమూర్తి! నీ కవి యేటికయ్యా?
మహదర్థమునకంటె మహదర్థమైన
హృదయేశ! నీకవి యేపాటివయ్యా! —

౫౭

భువనంబులన్నియు బొజ్జలోనున్న
నిఖిలేశ! నీపజ్జ నిలువంగఁ గంటి,
సంపూర్ణలోకైక సాక్షివైయున్న
శుభతేజ! నీమూర్తి చూడఁగాఁ గంటి,
ఆగమాంతోక్తుల కందఁగారాని
మహిమాఢ్య! నీతోడ మాటాడఁ గంటి
అఖిలంబునకు నంటి యంటకయున్న
నిర్వికారుని నిన్ను నే బొందఁ గంటి.
పాలసంద్రంబుతో బల్వలంబునకు
క్షీరనీరన్యాయ సిద్ధి ఘటిల్లె,
అతిపిపాసాశాంతి కమృతంబు దొరకె
నతనుతాపనివృత్తి కౌషధం బొదవెఁ
దనువెల్లఁ బులకించెఁ దన్మయత్వమున

నంతరంగము పొంగె నానందగరిమఁ
బడియుంటివవశనై భవదంతికమున
న న్నుద్ధరింపవే నాజీవితేశ?——

౩౭

చీమనై ప్రాఁకితిఁ జీసురాకుదాఁక
నఁటిని భ్రమవిషం డఱచేఁ జిక్కె
విహగినై యెగసితి వినువీధిదాఁక
నాఁకలి నడఁగించు నమృతాన్న మొదవె
నణువనై తిరిగితి నాకాంతరముల
పొగసిన తనువెల్ల పురభిళంబయ్యె
జేఁపనై యీఁదితి సింధుసప్తకముఁ
జేరితి నెట్టులో శ్రీధామమునకు
నాయాసము ఫలించె నాసలు దీఱె
నామోదము లభించె నభిమతం బొదవె

నాలోకరమణీయ మైన నీమోము
ఆనందవికసితం బైన నీమోము
అమల తేజోమయం బైన నీమోము
కనుగొంటిఁ గైకొంటిఁ గైవల్యపదము—

ప్రణయైకనిలయమౌ భవదాననమున
మలయుచుండిన శాంత మధుర తేజంబు
వెలయుచుండిన దివ్య విమల తేజంబు
నటియించుచున్న యానంద తేజంబు
ప్రభవించుచున్న సౌభాగ్య తేజంబు
తిలకించువారికే తెలియునుగాని
బుద్ధిమంతులకైన బోద్ధలకైనఁ
గవిశేఖరులకైన ఘనులకునైన

ఎన్నిమాట లింకేల యెవ్వరికైన
ఇతరుల కాభాగ్య మెక్కడిదయ్యా?
కొనియాడవలెనన్న కోర్కెయేకాని
భాషలోపల నట్టి పలుకులే లేవు;
తెలిసికోవలెనన్న దీక్షయేకాని
బుద్ధికంతటి సుప్రబోధమే లేదు;
వర్ణింపవలెనన్న వాంఛయేకాని
కవితకంతటి భావ గరిమయే లేదు.—

౭౦

అస్ఫుటచంద్రాతపాంతరాళమున
దివ్యస్వనంబుతోఁ బ్రవహించుచున్న
నిర్మలతమ వాహినీగర్భసీమఁ
దరలిపోవుచునున్న తరణిలోనుండి

చను దెంచు విరహిణీ సంగీతమందు
నొక్క ప్రేమమయూఖ ముండునుగాక
రమణీయమందిరారామదేశమునఁ
గమనీయనవమల్లికానికుంజమునఁ
గలకంఠరుతముతోఁ గలయికఁ గాంచి
దూరంబునందుండి దోతెంచుచున్న
నవమనోజ్ఞైక వీణాగానలహరి
నొక్కింత సుఖలేశ ముండునుగాక
నాకలోకంబులో నందనభూమిఁ
బారిజాతంబుల పజ్జలనుండి
వల్లికాడోలికా వరఖేలనమునఁ
బంతాలఁ దూఁగుచుఁ బాడుచునున్న
గీర్వాణకాంతల గీతామృతమున

నొక్కింత యానంద ముండునుగాక
సుఖకరం బగుఁగాక శుభ మగుఁగాక
యానంద మగుఁగాక యందమౌఁగాక
దివ్యతేజంబుతో దీటుసేయుటకు
ప్రకృతిసౌందర్య మేపాటిది నాథ? —

౨౧

నిరుపమమాధురీ నిలయమైయున్న
నిర్మలప్రేమైక నిలయమైయున్న
నిస్తులసౌందర్య నిలయమైయున్న
నిరవధికానంద నిలయమైయున్న
నీ మోముదమ్మిపై నిలిచినచూపు
నీ పాదయుగముపై నిలిచినమనసు
నీ దివ్యసన్నిధి నిలిచినమేను
నిను వీడి పోవంగ నేర్చునఁటయ్య?

హృదయంబులోపలి హృదయంబులోన
ముద్రితంబయ్యె నీ మోహనమూర్తి
కన్నులలోపలి కన్నులలోన
బింబితంబయ్యె నీ ప్రేమైకమూర్తి
శ్రుతివీథులందలి శ్రుతివీథులందు
గోచరంబయ్యె నీ గుప్తమంత్రంబు
ఈ యల్పశక్తితో నీ రేణుకణము
ఈ మహత్తత్త్వమం దెనసినదాఁక
ఈ ప్రేమరసముతో నీ యల్పవీచి
ఈ సుధార్ణవమునం దెనసినదాఁక
ఈ స్నేహరసముతో నీ దీపకళిక
ఈ దివ్యతేజమం దెనసినదాఁక
ఈ పరిమళముతో నీ కప్పురంబు
ఈ మహానిలమునం దెనసినదాఁక

ఈ చిన్నినుడులతో నీ ప్రేమగీతి
ఈ దివ్యనాద మం దెనసినదాఁక,
ప్రాణేశ। నీ దివ్య పాదపద్మముల
భావించి సేవించి భక్తిఁ బూజింతు—

౭౨

సర్వలోకేశ! యీ సాలభంజికను
నీ కేళిగృహమందు నిలువఁగానిమ్ము
భువనసంత్రాణ! యీ పుష్పవల్లికను
నీ పూలతోఁటలో నిలువఁగానిమ్ము
భక్తమందార! యీ బాలశారికను
నీ పంజరంబులో నిలువఁగానిమ్ము
కళ్యాణధామ! యీ కనకపీఠికను
నీ పాదములపొంత నిలువఁగానిమ్ము
అణువులు మొదలు బ్రహ్మాండంబుదాఁక

సర్వజీవుల కీవు సముఁడవుగాన
నీ దర్శనముచేయ నేఁ గోఁరికొంటి
నీ పూజచేయంగ నేఁ గోఁరిగొంటి
నీ మాటలాలింప నేఁ గోఁరికొంటి
నీ సేవచేయంగ నేఁ గోఁరికొంటి
దయతోడఁ దిలకించి దాస్యం బొసంగి
నన్నేలుకొనుమయ్యా నా జీవితేశ!





కవిరాజహంస, కవికులాలంకార

శ్రీ వేంకటపార్వతీశ్వర కవులు